

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్‌చేసి, మిఠాయిలు పంచారు. ఆస్పత్రుల్లో రోగులు, గర్భిణులు, బాలింతలకు పండ్లు, రొట్టెలు ఇచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. వృద్ధాశ్రమాల్లో భోజనాలు అందించారు.



మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా సబ్బవరం మండలం ఇరువాడలో కేక్ కట్ చేస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, టీడీపీ పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ

పేటలో విమానాశ్రయం?

ప్రభుత్వం ప్రతిపాదన

- తొలుత తుని-అన్నవరం మధ్య ఎయిర్‌పోర్టు నిర్మించాలని యోచన
- పలు కారణాల వల్ల ప్రతిపాదనలు విరమణ
- ‘పేట నియోజకవర్గంలో పారిశ్రామిక పురోగతి
- ఈ ప్రాంతంలో విస్తారంగా ప్రభుత్వ భూములు
- విమానాశ్రయం నిర్మాణానికి అన్ని విధాలా అనుకూలమని భావన
- భూముల వివరాలు సేకరిస్తున్న అధికారులు



పాయకరావుపేట పట్టణం ఏరియల్ వ్యూ

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని పాయకరావుపేట ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు కానున్నది. ప్రస్తుతం ఇటు విశాఖపట్నం, అటు రాజమహేంద్రవరంలో విమానాశ్రయాలు వుండగా, భవిష్యత్తులో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనున్న పాయకరావుపేట నియోజకవర్గంలో కొత్తగా విమానాశ్రయాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్టు తెలిసింది. తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటు చేయాలని మూడు నెలల కిందట భావించగా, వివిధ కారణాల వల్ల ఈ ప్రాంతం అనుకూలం కాదని నిర్ణయించారు. దీంతో పాయకరావుపేట ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది.

అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయించడానికి కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. నక్కపల్లి మండలంలో ప్రైవేటు రంగంలో సుమారు లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానున్నది. అదే విధంగా దాదాపు 15 వేల కోట్ల రూపాయలతో బల్క్ డ్రగ్ పార్క్ రానున్నది. పక్కనే వున్న కాకినాడ జిల్లా తొండంగి మండలంలో ప్రత్యేక ఆర్థిక మండలి రూపుదిద్దుకుంటున్నది. నక్కపల్లి మండలంలో



నక్కపల్లి, పాయకరావుపేట మండలాల సరిహద్దులో ప్రభుత్వ భూములు (ఫైల్ ఫొటో)

ఇప్పటికే హెటిరో డ్రగ్స్, పాయకరావుపేట మండలంలో డెక్కన్ కెమిల్స్ వంటి భారీ పరిశ్రమలు వున్నాయి. ఆయా పరిశ్రమలు, కంపెనీలకు సంబంధించి యాజమాన్య ప్రతినిధులు, నిపుణులు, ఇతర ముఖ్య వ్యక్తులు రాకపోకలు సాగించాలంటే అటు విశాఖపట్నం లేదా ఇటు రాజమహేంద్ర వరానికి విమానంలో వచ్చి, అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఇక్కడకు చేరుకోవాలి. దీనివల్ల సమయం వృథా అవుతుందని భావించిన ప్రభుత్వం.. అనకాపల్లి, కాకినాడ జిల్లాల సరిహద్దులో కొత్తగా విమానాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కొత్త విమానాశ్రయల ఏర్పాటుపై జరిపిన సమీక్షలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతానికి విమానాశ్రయం అవసరమని ప్రస్తావించారు. అంతకు ముందు తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటు చేస్తే పారిశ్రామిక అవసరాలు, సాధారణ ప్రజానీకానికి అనువుగా ఉంటుందని మూడు నెలల కిందట ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారులు తొండంగి మండలం పీఈ చిన్నయ్యపాలెం, బెండపూడి గ్రామాల పరిధిలో 787 ఎకరాలను గుర్తించారు. ఇందులో బెండపూడిలో 490 ఎకరాలు జిరాయితీ, 28 ఎకరాలు ప్రభుత్వ భూములు, పీఈ చిన్నయ్యపాలెంలో 266 ఎకరాలు జిరాయితీ, 1.75 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రాంతం విమానాశ్రయం ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ప్రతిపాదించారు. దీంతో ఈ భూములను పరిశీలించిన రాష్ట్రస్థాయిఇ అధికారులు.. విమానాశ్రయం ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలం కాదని తేల్చారు. ఈ భూములు చెన్నై-కోల్‌కతా రైల్వే లైన్‌కు, జాతీయ రహదారికి మధ్యలో ఉండడం ప్రధాన కారణంగా పేర్కొన్నారు. అంతేకాక ప్రతిపాదిత భూముల మధ్యలో 88 ఎకరాల్లో భారీ చెరువు, పోలవరం ఎడమ ప్రధాన కాలువ వున్నాయి. అంతేకాక విమానాశ్రయం ఏర్పాటు చేసే ప్రాంతానికి సమీపంలో జనావాసాలు (ఊళ్లు) ఉండకూడదు. కానీ తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రాంతానికి అతి చేరువలో పలు గ్రామాలు వున్నాయి. అంతేకాక ఏఏఐ నిబంధనల ప్రకారం ఇప్పటికే ఉన్న విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం (రక్షణ అవసరాలు మినహా) ఏర్పాటు చేయకూడదు. తుని-అన్నవరం ... మిగతా 8వ పేజీలో

పశుగ్రాసం పెంపునకు ఉపాధి హామీ

- జాబ్ కార్డుతోపాటు కనీసం పది సెంట్లు భూమి ఉండాలి
- పది సెంట్ల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగుకు రూ.6,599
- 50 సెంట్లు అయితే రూ.32,992 లబ్ధి
- పశువైద్యశాలలు, ఆర్‌ఎస్‌కేల్లో దరఖాస్తులు
- గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక



కోటవురట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):
తాము రైతుల పక్షపాతమని కూటమి ప్రభుత్వం మరోసారి రుజువు చేసింది. ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసం పెంచుకోవడానికి వెసులుబాటు కల్పించింది. గతంలో 2014-19 వరకు టీడీపీ అధికారంలో వున్నప్పుడు పశుగ్రాసం పథకాన్ని అమలు చేయగా, తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని రద్దు చేసింది. రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు వుండి, పది సెంట్లకు తగ్గకుండా సొంత భూమి రైతులంతా ఈ పథకం కింద లబ్ధి పొందడానికి అర్హులు.

కొద్దిపాటి వ్యవసాయ భూమి వుండి, పాడి పశువుల పోషణ ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న చిన్న, సన్నకారు రైతులకు ఉచిత పశుగ్రాసం సాగు పథకాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ విధివిధానాలను రూపొందించింది. కనిష్ఠంగా పది సెంట్లు, గరిష్ఠంగా 50 సెంట్ల వరకు పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చు. ఇప్పుడు పశుగ్రాసం సాగు చేపడితే వేసవి ఆరంభంనుంచి పచ్చిగడ్డి అందుబాటులోకి వస్తుంది. ప్రతి మండలంలో 40 నుంచి 50 ఎకరాల వరకు పశుగ్రాసం పెంపకానికి పశుసంవర్థక శాఖ అధికారులు, రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఉపాధి జాబ్ కార్డు వున్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. పది సెంట్ల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేసేటట్టయితే ఉపాధి కూలీ వేతనంగా రూ.3 వేలు, మెటీరియల్ ఖర్చుగా రూ.3,599కలిపి మొత్తం రూ.6,599 ప్రభుత్వం ఇస్తుంది. అదే 50 సెంట్లు విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేస్తే కూలీల వేతనంగా రూ.15 వేలు, మెటీరియల్ ఖర్చుగా రూ.17,992 మొత్తం రూ.32,992 పొందవచ్చు. ఆసక్తి వున్న రైతులు సమీపంలోని పశువైద్య కేంద్రాలతోపాటు రైతు సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుతోపాటు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, పొలానికి సంబంధించిన వన్ బీ అడంగల్, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం జెరాక్స్ కాపీలను జతచేయాలి. గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. పశుగ్రాసం సాగు చేపట్టిన తరువాత ఉపాధి హామీ పథకం అధికారులు, పశువైద్యులు పరిశీలించి ధ్రువీకరించిన తరువాత రైతులకు బిల్లులు మంజూరవుతాయి.



కాలినడకన చలిసింగం వెళుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రాజు, తదితరులు

ఇకపై డోలీ కష్టాలు ఉండవు

ఆరు నెలల్లో తారు రోడ్డు నిర్మిస్తాం

- మారుమూల కొండపైనున్న చలిసింగం గ్రామ గిరిజనులకు కలెక్టర్ విజయకృష్ణన్, చోడవరం ఎమ్మెల్యే రాజు హామీ
- కొండలు, గుట్టలు దాటి కాలినడకన గ్రామానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు

- వార్త మెయిన్ ఎడిషన్‌లో



కోటవురట్ల మండలం రాట్నాలపాలెంలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు

పల్లెలపై మంచు దుప్పటి

- ఉదయం 9 గంటల వరకు వీడని మంచు తెరలు

కోటవురట్ల/ కశింకోట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):
గ్రామీణ ప్రాంతాలను గురువారం మంచు దట్టంగా కమ్మేసింది. అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు కురిసింది. దీనికితోడు చలిగాలులు వీచడంతో గ్రామీణులు గజగజ వణికిపోయారు. వాహనదారులు హెడ్ లైట్లు వేసుకుని నెమ్మదిగా రాకపోకలు సాగించారు. మంచు విపరీతంగా పడడంతో వరి నూర్పులు, ఇతర వ్యవసాయ పనులు ఆలస్యంగా మొదలు పెట్టాల్సి వచ్చిందని రైతులు చెబుతున్నారు.



కశింకోట మండలం తాళ్లపాలెం వద్ద లైట్లు వేసుకుని వెళుతున్న బస్సు

అన్నదాతల ఇక్కట్లకు తెర

చోడవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):
పట్టణంలో ఐదేళ్లుగా అసంపూర్తిగా వున్న రైతు బజారుకు త్వరలో మోక్షం కలగనుంది. రైతులు, చిరువ్యాపారులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న కష్టాలకులకు తెరపడనున్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తి నిర్మాణాలపై ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దృష్టి సారించి, వాటిని పూర్తిచేయించడానికి చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ఏడేళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.3 కోట్లతో చేపట్టిన రైతు బజారు నిర్మాణాన్ని పూర్తి చేసి నెల రోజుల్లో వినియోగంలోకి తెచ్చేందుకు ముమ్మరంగా పనులు చేస్తున్నారు.

చోడవరంలో అందుబాటులోకి రానున్న రైతు బజార్

- గత టీడీపీ హయాంలోనే నిర్మాణం ప్రారంభం
- చాలా వరకు పనులు పూర్తి
- ఐదేళ్లపాటు పట్టించుకోని వైసీపీ పాలకులు
- కూటమి ప్రభుత్వం రాకతో కదలిక
- పనులు పునరుద్ధరణ
- వచ్చే నెలలో ప్రారంభానికి ఏర్పాట్లు



రైతు బజార్‌లో దుకాణాలు (ఇన్‌సెట్‌లో) కొత్తగా నిర్మిస్తున్న షాపులు

చోడవరం పట్టణంలో ప్రేమసమాజం రోడ్డులో గతంలో రేకుల షెడ్డులతో రైతు బజార్ వుండేది. ఇక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇటు రైతులు, చిరువ్యాపారులు, అటు వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో దీని స్థానంలో పెద్ద రైతు బజార్ నిర్మించాలని గత టీడీపీ హయాంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు భావించారు. ఒక పక్క కూరగాయలు, మరోపక్క పూలు, పండ్లు, ఇంకో పక్క చేపలు, ఇతర మాంసాహార విక్రయాల కోసం వేర్వేరుగా దుకాణాల నిర్మాణం చేపట్టారు. కోటి రూపాయల అంచనాతో ప్రారంభమైన రైతు బజారు నిర్మాణం, తరువాత రూ.3 కోట్లకు పెరిగింది. పనులు చివరి దశలో వున్నప్పుడు బిల్లుల విడుదలలో జాప్యం జరగడంతో పనులు ఆగిపోయాయి. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు రైతు బజారు నిర్మాణాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. అంతేకాక అప్పటి వరకు వున్న రైతు బజార్‌ను ఊరికి దూరంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులోకి తరలించారు. ఫలితంగా రైతులు, చిరువ్యాపారులు, వినియోగదారులు అసౌకర్యానికి గురయ్యారు. రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డుకి వెళ్లకుండా పట్టణంలో రోడ్లపక్కనే వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకుంటున్నారు. దీంతో ఆంధ్రాబ్యాంకు, ప్రేమసమాజం రోడ్డు, లక్ష్మీపురం రోడ్డు, ప్రభుత్వ కాలేజీ, కొత్తూరు జంక్షన్ల ప్రాంతాల్లో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతు బజార్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభం అయ్యాయి. దుకాణాలకు షట్టర్లు బిగిస్తున్నారు.



ప్రస్తుతం రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుంటున్న రైతులు, చిరువ్యాపారులు

వచ్చే నెలలో ప్రారంభం



రైతు బజారు నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి. మొత్తం 72 దుకాణాలు అందుబాటులోకి రానున్నాయి. ఫిబ్రవరిలో ప్రారంభించాలని ఎమ్మెల్యే రాజు ఆదేశించారు. రైతుబజారులో దుకాణాల కేటాయింపునకు ఏర్పాట్లు చేస్తున్నాం. రైతులు, చిరువ్యాపారులకు లాటరీ ద్వారా కేటాయించే అవకాశం ఉంది.

కేవీఏఎస్ నారాయణరావు,
ఈవో, చోడవరం పంచాయతీ

ఓటరు నమోదులో ప్రతిభకు పురస్కారాలు

ఉత్తమ ఏఈఆర్ఓగా అనకాపల్లి తహసీల్దార్ విజయ్‌కుమార్

- ఉత్తమ బీఎల్‌వోలుగా బి.పావని, ఎంవీఎన్ మూర్తి
- ఓటరు దినోత్సవం సందర్భంగా 25న అవార్డులు ప్రదానం



విజయ్‌కుమార్, ఉత్తమ ఏఈఆర్‌వో



బడిగంటి పావని, ఉత్తమ బీఎల్‌వో



ఎంవీఎన్ మూర్తి, ఉత్తమ బీఎల్‌వో

అనకాపల్లి టౌన్/ కొత్తూరు/ ఎస్.రాయవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):
ఓటరు నమోదులో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ఎన్నికల సంఘం అవార్డులు ప్రకటించింది. గత ఏడాది అక్టోబరు నుంచి డిసెంబరు వరకు కొత్త ఓటర్ల నమోదు, జాబితాల నుంచి చనిపోయిన వారి పేర్లు తొలగింపు, చిరునామాల మార్పు, తప్పుల సవరణ వంటి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఒక అధికారి, ఇద్దరు ఉద్యోగులను అవార్డులకు ఎంపిక చేసింది. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఈ నెల 25వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో వీరికి అవార్డులు ప్రదానం చేస్తారు.

జిల్లాలో ఉత్తమ సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా (ఏఈఆర్‌వో) అనకాపల్లి తహసీల్దార్ విజయ్ కుమార్ ఎంపికయ్యారు. గత ఏడాది చేపట్టిన కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఆయన సుమారు నాలుగు వేల మంది యువతను కొత్తగా ఓటర్లను నమోదు చేయించారు.

అనకాపల్లి మండలం సంపతిపురం 88వ పోలింగ్ బూత్ అధికారి బడిగంటి పావని, ఉత్తమ బీఎల్‌వోగా ఎంపికయ్యారు. తన పరిధిలో ... మిగతా 8వ పేజీలో

డొంకాడలో శ్రీవారికి సారె సమర్పణ



స్వామివారికి బిందెలతో సమర్పించిన సారె

నక్కపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డొంకాడ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఇటీవల నిర్వహించారు. పుర వీధుల్లో సారెను మహిళలు బిందెలతో ఊరేగించి, ఆలయంలో స్వామివారికి సమర్పించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు స్వామి వారి ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు ధూప,దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం

» ఎమ్మెల్యే విజయకుమార్



మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

మునగపాక, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యా ప్రమాణాలు పెంపుతోపాటు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండలంలోని నాగులాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో ఏకాంతంగా మాట్లాడారు. పాఠశాలలో జరుగుతున్న పనులు వివరాలను ఎంఈవోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అట్టలు, పెన్నులు పంపిణీ

అచ్యుతాపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఉన్నత పాఠశాలలో 12 మంది మెరిట్ విద్యార్థులకు పరీక్షల అట్టలు, పెన్నులు, లాంగ్ స్కేళ్లను గ్రంథాలయాధికారి బి.కోటేశ్వరరావు అందజేశారు. అదే హైస్కూల్‌లో చదివిన లాలం ఆదికి ఆర్మీలో ఉద్యోగం రావడంతో వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.4.99 కోట్లు

» టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

నక్కపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హోం మంత్రి అనిత చొరవతో మండలంలో పలు గ్రామాల్లో రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం రూ. 4.99 కోట్లు మంజూరు చేసిందని టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ చెప్పారు. దేవవరం శివారు చినరాంభద్రపురం గ్రామం నుంచి హైవే వరకూ రహదారి మరమ్మతు పనులను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ గొడిచెర్ల హైవే జంక్షన్ నుంచి గొడిచెర్ల, జి.జగన్నాథపురం, చీడిక గ్రామాల రహదారి మరమ్మతులకు రూ. 1.62 కోట్లు నిధులు మంజూరైనట్టు చెప్పారు. జి.జగన్నాథపురం, ముకుందరాజుపేట గ్రామాల రహదారి మరమ్మతులకు రూ. 50 లక్షలు, దోసలపాడు అగ్రహారం నుంచి ముకుందరాజుపేట, దోసలపాడు గ్రామాల్లో రహదారుల మరమ్మతుకు రూ. 32 లక్షలు, గునిపూడి, గోపాలపట్నం ప్రధాన రహదారి మరమ్మతులకు రూ.1.35 కోట్లు మంజూరైనట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, వెలగా శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, గింజాల లక్ష్మణరావు, కొరిమి సూర్య గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్యుతాపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో తొమ్మిది గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఈఈ కె. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున దిబ్బపాలెం, జంగులూరు, భోగాపురం, కోనెంపాలెం, కుమారపురం, దుప్పితూరు, మార్టూరు, లంక ధర్మవరం, గొర్లె ధర్మవరం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల నరికివేతకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ కె రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా గుడివాడ, లక్ష్మీపతిరాజుపేట, బంగారమ్మపాలెం, పెదఉప్పలం, చినఉప్పలం, రేవుపోలవరం, కొత్తపోలవరం, ధర్మవరం, సోముదేవుపల్లి, పెనుగొల్లు, గెడ్డపాలెం ఏజీఎల్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలగనుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నక్కపల్లిలో..

మండలంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 8 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ రాజశేఖర్, ఏఈ కృష్ణ చెప్పారు. 33/11 కేవీ ఉపమాక సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపడుతున్నట్టు చెప్పారు. పెదతీనార్ల, చినతీనార్ల, జానకయ్యపేట, సీహెచ్ఎల్‌పురం, కాగిత, న్యాయంపూడి, చందనాడ, ఉపమాక గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు.

పాయకరావుపేటపై మంచు ముసుగు



ఉదయం 7 గంటలకు పాయకరావుపేటలో కురుస్తున్న మంచు

పాయకరావుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట పట్టణంపై గురువారం ఉదయం పొగమంచు కమ్మేసింది. ఉదయం 8 గంటల వరకు దట్టమైన మంచు కురిసింది. దీంతో వాహనదారులు లైట్లు వేసుకోవాల్సి రాకపోకలు సాగించారు. ఉదయం 8 గంటలు అయినా మంచు తగ్గకపోవడంతో చల్లని వాతావరణాన్ని పట్టణ వాసులు ఆస్వాదించారు.

చలపతిరావు సమక్షంలో టీడీపీలో పలువురు చేరిక



పప్పల చలపతిరావు సమక్షంలో టీడీపీలో చేరిన నారాయుడుపాలెం మాజీ సర్పంచ్, అనుయాయులు

మునగపాక, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు సమక్షంలో గురువారం పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మండలంలో నాగులాపల్లి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చలపతిరావు సమక్షంలో నారాయుడుపాలెం మాజీ సర్పంచ్ కొయ్య వరాలు, తనయుడు శేషుతోపాటు 50 మంది పార్టీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

విద్యా వ్యవస్థలో సంస్కరణలు తెచ్చిన లోకేశ్

» మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు » వాడవాడలా ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం : దివ్యాంగులకు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు



ఎలమంచిలి పురుషోత్తపురంలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ప్రగడ నాగేశ్వరరావు



నక్కపల్లి ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

అచ్యుతాపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేశ్ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. గురువారం స్థానిక స్థానిక ఇంటిగ్రేటెడ్ దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అంతకుముందు కేక్ కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, నాయకులు రెడ్డి నగేష్, కూండ్రపు వెంకునాయుడు, పల్లి వెంకటరావు, కొయ్య శ్రీను, లాలం సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు. అలాగే నునపర్తి, పూడిమడక, మోసయ్యపేటలలో కూడా రాష్ట్ర మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోసయ్యపేటలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులుతోపాటు పాఠశాలకు అవసరమైన స్టేషనరీని ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో గొంప నరసింహనాయుడు, పుర్రె శ్రీనివాస యాదవ్, మేరుగు బాపునాయుడు, మేరుగు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో..

అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం మండలంలోని నాగులాపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ ఎంపీ పప్పల చలపతిరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడిన రక్తదానం చేసిన వారిని అభినందించారు. అదేవిధంగా మునగపాక గౌరీపరమేశ్వరులు ఆలయంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు పెంటకోట విజయ్ సారథ్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి లోకేశ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు.

ఎలమంచిలిలో..

మండలంలోని పురుషోత్తపురం, ఎలమంచిలిల్లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను గురువారం పార్టీ శ్రేణులు, గ్రామస్థులు అట్టహాసంగా నిర్వహించారు. పురుషోత్తపురంలో రాష్ట్ర ఆర్‌డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రి లోకేశ్ విద్యా విధానంలో బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయ్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు ఇత్తంశెట్టి రాజు, నేతలు రాజాన వెంకునాయుడు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు తదితరులు ప్రగడ నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు గొన్నాబత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అదేవిధంగా ఎలమంచిలి తులసీనగర్ బాలికోన్నత పాఠశాలలో లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి ఆడారి రమణబాబు, టీడీపీ నేతలు ఆడారి ఆదిమూర్తి, చిన్నారావు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు విజయ్‌బాబు కుర్చీలు వితరణ

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా గురువారం మండలంలోని పురుషోత్తపురం జడ్పీ హైస్కూల్‌కు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయ్‌బాబు పది కుర్చీలు వితరణగా అందజేశారు. వీటిని హెచ్ఎం శోభారాణి, ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణల సమక్షంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో స్కూలు కమిటీ చైర్మన్ రాజు స్థానిక నేతలు పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం నక్కపల్లిలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తొలుత నక్కపల్లి ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి నుంచి హైవే మీదుగా హోం మంత్రి నివాసం వరకూ పాదయాత్ర చేశారు. అక్కడ కేక్‌కట్ చేసి, లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, లాలం కాశీనాయుడు, కురందాసు నూకరాజు, వైబోయిన రమణ, అమలకంటి అబద్ధం, దేవర సత్యనారాయణ,కొప్పిశెట్టి బుజ్జి, నల్లపురాజు వెంకట్రాజు,కోన అప్పలరాజు, పద్దు, మేరుగు నాగేశ్వరరావు, రమాకుమారి, శాంతి పాల్గొన్నారు.

పాయకరావుపేటలో..

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు, టీడీపీ నాయకులు మజ్జూరి నారాయణరావు కేక్ కట్ చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవవరపు ఆనంద్, గొల్లపల్లి నాగు, తలారి రాజా, భజంత్రీల శివ, గంటా థామస్, విశ్వనాధుని బాబ్జీ, ఎల్లపు భద్రం, నారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేత గోరింట్ల ఆశ పెనుగొల్లు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి రాజేశ్వరి, కేపీఎస్ఎన్ రాజు, పలువురు టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మునగపాక: రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే విజయకుమార్, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు



పాయకరావుపేటలో లోకేశ్ బర్త్ డే వేడుకలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు



ఎలమంచిలి: పురుషోత్తపురం జడ్పీ హైస్కూల్‌కు కుర్చీలు వితరణగా అందజేస్తున్న కొలుకులూరి విజయ్‌బాబు

విజయవంతంగా పశు ఆరోగ్య శిబిరాలు : ఏడీ గంగాధర్

రాంబిల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి పశు ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఎలమంచిలి సబ్‌డివిజన్ ఏడీ డాక్టర్ సీహెచ్ ఎం.ఎం. గంగాధర్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు, మామిడివాడల్లో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ రెండు గ్రామాల్లో పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ రెండు గ్రామాల్లో జరిగిన 77 పశువులకు గర్భకోశ వ్యాధులకు, 248 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించి, పాడిరైతులకు మందులను అందజేశారు. 51 మేకలు, గొర్రెలకు నట్టనివారణ మందులను పట్టించారు. కార్యక్రమంలో రాంబిల్లి, పంచదార్ల పశువైద్యులు డాక్టర్ వీఎల్‌కే మాధురి, డాక్టర్ కె. రఘునాథ్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని పెట్టుగోళ్లపల్లిలో గురువారం ఉచిత పశు



పెట్టుగోళ్లపల్లిలో రైతులకు మందులు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి

ఆరోగ్య శిబిరాన్ని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పశువులకు అవసరమైన మందులను నరసింహమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లు గంగరాజు, కాసులు, గోవిందరావు, పశు వైద్య సిబ్బంది బండియ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో..

మండలంలో పందూరు, పీకేపల్లి పంచాయతీల్లో గురువారం డాక్టర్లు ప్రతాప్, హరిప్రియ పశు ఆరోగ్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులు, మేకలు, గొర్రెలకు వైద్యసేవలు అందించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్సను అందించారు. నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో పీకేపల్లి సర్పంచ్ పొలిపర్తి చినఅప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు సింగంపల్లి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు,

పాయకరావుపేట రూరల్‌లో..

పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి సాయిశంకర్ అన్నారు. గురువారం మండలంలోని కేశవరంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరంలో వైద్యాధికారులు సాయిశంకర్, గుప్తా పశువులను పరీక్షించి, వ్యాధి నిరోధక టీకాలను వేశారు. కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

రాంబిల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : గంజాయి కేసులో ఇద్దరు వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్టు రాంబిల్లి సర్కిల్ సిఐ నర్సింగరావు, ఎస్ఐ నాగేంద్రలు తెలిపారు. ఈ నెల 21న అర్ధరాత్రి ఎన్ఏఓబి గేటు వద్ద గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని, అతని వద్ద ఉన్న 235 గ్రాముల గంజాయిని నేవీ పోలీసులు పట్టుకొని రాంబిల్లి పోలీస్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. ఈ విషయంలో త్వరితంగా ఇనివిస్టుగేషన్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, మరో వ్యక్తిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. ఇనివిస్టుగేషన్ ఇంకా పూర్తి కాలేదని పూర్తయి వెంటనే పూర్తి వివరాలు తెలియజేస్తామని రాంబిల్లి సిఐ నర్సింగరావు తెలిపారు.

మూలకొత్తూరులో హెరిటేజ్ పశు వైద్య శిబిరం

రాంబిల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూలకొత్తూరులో గురువారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమమే ధ్యేయంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందన్నారు. హెరిటేజ్ డెయిరీ డాక్టర్ హేమసుందర్ పశువులకు తనిఖీలు నిర్వహించారు. అనంతరం పాడి రైతులకు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాడిరైతులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఎన్నో మార్పులు

» ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే విద్యాశాఖలో ఎన్నో మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన స్థానిక గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ ప్రణాళికతో విద్యాశాఖ ప్రక్షాళన జరుగుతోందన్నారు. భవిష్యత్‌లో ప్రైవేటుకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు చదువు చెప్పడం ఒక్కటే కాకుండా వారి వ్యవహార శైలిని కూడా పరిశీలించాలన్నారు. రానున్న కాలంలో ఈ గురుకుల బాలికల పాఠశాలను జూనియర్ కాలేజీలు అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. అంతకుముందు తరగతి గదులు, వంట గదులు, డైనింగ్ హాల్‌తోపాటు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొండకర్లలో సీబీసీఎస్‌సీ 77వ మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

అచ్యుతాపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కన్వెన్షన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చస్ ఆఫ్ దినార్తెన్ సర్కార్స (సీబీసీఎస్‌సీ) 77వ మహాసభలు గురువారం కొండకర్ల ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో జరిగాయి. ఈసభల్లో అవనిగడ్డ నుంచి సోంపేట వరకు గల బాప్టిస్ట్ చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు. సీబీసీఎస్‌సీ అధ్యక్షుడు కె.అదృష్ట కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభల్లో బెంగళూరుకి చెందిన సునీల్ మక్కువనా, పి. జద్సన్, ఆర్ఎస్ పాల్, అడ్డూరి ప్రసన్నకుమార్, పి.జైపాల్, ఎస్.కల్యాణ్, ఇ.విజయకుమార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

మండలంలో 13 వేల మందికి జాబ్‌కార్డులు

ఎస్.నాగరాజు,ఉపాధి ఏపీవో, కోటవురట్ల



(ఆంధ్రజ్యోతి/కోటవురట్ల)

ప్రశ్న: మండలంలో ఎంతమందికి ఉపాధిహామీ జాబ్‌కార్డులు ఉన్నాయి?

జవాబు: మండలంలో 13 వేల మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి.

ప్ర: ప్రస్తుతం కూలీలు ఎంతమంది ఉపాధి పనులకు వస్తున్నారు?

జ: సంక్రాంతి తర్వాత నుంచి 1,200 మంది కూలీలు పనులకు వస్తున్నారు.

ప్ర: వంద రోజుల పనులు ఎన్ని కుటుంబాలు పూర్తి చేశాయి?

జ: 3,200 కుటుంబాలు వంద రోజులపాటు పనులు పూర్తి చేయాలని లక్ష్యం కాగా 321 కుటుంబాలు వంద రోజులు పని పూర్తిచేశాయి.

ప్ర: మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి?

జ: అన్నవరం, యండపల్లి, రామచంద్రపాలెం, రాజుపేట, కె.వెంకటాపురం, కొడవటిపూడి, బోడపాలెం, రామన్నపాలెం, వీకేపల్లి గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఈ విషయాన్ని జిల్లా అధికారులు దృష్టికి వెళ్లాను.

ప్ర: మండలంలో ఎన్ని పని దినాలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు? ఇప్పటికి ఎంత వరకు చేశారు.

జ: పని దినాలు లక్ష్యం 6.86 లక్షలు కాగా ఇప్పటివరకు 5.15 లక్షల పని దినాలు పూర్తయ్యాయి. ఇంకా లక్ష 72 వేలు పని దినాలు చేయాల్సి ఉంది. ఫిబ్రవరి 5వ తేదీ నాటికి పూర్తిచేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ప్ర: మండలంలో ఉద్యానవన సాగు ఎన్ని ఎకరాలు ఏప పంటలు వేశారు?

జ: సాగు లక్ష్యం 250 ఎకరాలు కాగా ప్రస్తుతం 105 ఎకరాల్లో ఆయిల్‌పామ్, జీడి, మామిడి, సపోటా, కొబ్బరి, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్ రైతులు సాగుచేస్తున్నారు.

ప్ర: ఉపాధి హామీ కూలీలు ఎటువంటి పనులు చేస్తున్నారు?

జ: ప్రస్తుతం కొండవాలు కందకలు, సాగునీటి కాలువ పనులు జరుగుతున్నాయి.

ప్ర: ఉపాధి హామీ ద్వారా మండలానికి ఎన్ని సిమెంట్ రోడ్లు మంజూరు చేశారు. ఎన్ని పూర్తిచేశారు.

జ: మండలంలో 78 సిమెంట్ రోడ్లు మంజూరు కాగా వాటిలో 58 రోడ్లు పూర్తి చేశారు.

స్వాతంత్ర్య పోరాట యోధుడు నేతాజీ

మునగపాక, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గుండె నిండుగా దేశభక్తిని నింపుకొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటం చేశారని ఏపీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో తిమ్మరాజుపేటలో గురువారం నిర్వహించిన నేతాజీ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆడారి మంజు, నేతాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల విజేత హరిణి



హరిణిని అభినందిస్తున్న టీచర్లు

మునగపాక, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీలలో తోటాడ జడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఎల్.హరిణి విజేతగా నిలిచిందని ఆ పాఠశాల హెచ్ఎం సోమయాజులు తెలిపారు. గురువారం అనకాపల్లిలో జిల్లా స్థాయిలో గురువారం నిర్వహించగా.. అక్కడ కూడా సత్తాచాటిందని చెప్పారు. ఆమెను ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు తెలిపారు.

వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

మునగపాక, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక గౌతమ పఠన మందిరం స్వర్ణోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. మూడు రోజులు వేడుకల్లో భాగంగా తొలిరోజు వ్యాసరచన, వక్తృత్వ, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించామని సంస్థ పూర్వపు అధ్యక్షుడు మారిశెట్టి అప్పారావు తెలిపారు. 24వ తేదీ సాయంత్రం ముగ్గులు పోటీలు జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంతి ఎంఈవో కె.మోహన్‌రావు, బూడిద రామారావు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల తీర్థాలు

రాంబిల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోకివాడ, కొండవారపాలెం గ్రామాల్లో కొలువై ఉన్న లోవాంబిక, దుర్గాలమ్మ అమ్మవార్ల తీర్థాలు గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లను అధిక సంఖ్యలో భక్తులు దర్శించి, పూజలు చేశారు. గోకివాడలో మాజీసర్పంచ్ ద్వారపురెడ్డి అప్పారావు, గ్రామ పెద్దలు, ఎన్‌వీ.సూర్యనారాయణ, పొట్నూరి శివశంకర్, ద్వారపు రెడ్డి నాగేశ్వరరావు, నానాజీ అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థాలు సందర్భంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ధర్మసాగరంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం



ధర్మసాగరంలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రమణమ్మ

నర్సీపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ధర్మసాగరంలో ఏడు లక్షల రూపాయలతో చేపడుతున్న రెండు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సమిరెడ్డి కిరణ్, అద్దేపల్లి గణేశ్, మారిశెట్టి రాజా, చట్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి 'అవంతి'లో జాతీయ స్థాయి సదస్సు



సదస్సు పోస్టర్ ఆవిష్కరణలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు

మాకవరపాలెం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రెండు రోజుల పాటు సీనర్జీ పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక సదస్సు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురవారం ఇక్కడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లపై రీ వెరిఫికేషన్

నర్సీపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : వికలాంగుల పింఛన్ల రీ వెరిఫికేషన్‌లో భాగంగా నర్సీపట్నం ప్రాంతీయ ఆస్పత్రిలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రీజనల్ కంటి ఆస్పత్రి నుంచి వైద్య బృందం విచ్చేసి కంటి చూపు కోల్పోయి పింఛన్లు పొందుతున్న వారికి కంటి వైద్య పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ అనకాపల్లిలో మూడు బృందాలు, నర్సీపట్నంలో రెండు బృందాలు ఈ పరీక్షలు జరుపుతున్నట్టు చెప్పారు. జిల్లాలో 4,193 మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. ఏరియా ఆస్పత్రిలో రోజుకు 50 మందికి పరీక్షలు జరుపుతామన్నారు. వచ్చే నెలలో అంగవైకల్యం కలిగి పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారులకు పరీక్షలు జరుపుతామని వివరించారు.

గొలుగొండ : మండలంలో వివిధ రకాల పింఛన్లు పొందుతున్న దివ్యాంగుల స్థితిగతులను రీ వెరిఫికేషన్ చేపడుతున్నట్టు ఎంపీడీవో మేరీరోజీ తెలిపారు. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న 96 మంది దివ్యాంగుల వికలాంగత్వంపై రీ వేరిఫికేష్‌ను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్టు చెప్పారు.



నాతవరంలో లోకేశ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



గొలుగొండ మండలం ఏఎల్‌పురం బీసీ కాలనీలో...

ప్రజల మనిషి లోకేశ్

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ప్రశంసలు
- వాడవాడలా ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు
- కేక్‌లు కట్‌చేసి, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన శ్రేణులు



నర్సీపట్నంలో లోకేశ్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న చింతకాయల విజయ్

నర్సీపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు నియోజకవర్గంలోని వాడవాడలా గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో మరింత వైభవంగా జరిగాయి. క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన జరిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ జాతీయ పార్టీలకు లేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేయించి టీడీపీని ముందు వరుసలో నిలబెట్టిన ఘనత నారా లోకేశ్‌కే దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన మంగళగిరి నుంచే మళ్లీ పోటీ చేసి అధిక మెజార్టీతో ఘన విజయం సాధించారన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి లోకేశ్ 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. 2014లో కార్యకర్తలే నా బలం అని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా.. నేనున్నానంటూ సహాయం అందించారని వివరించారు. వార్డు ఇన్‌చార్జ్‌లు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాతవరం : మండల కేంద్రం నాతవరం టీడీపీ కార్యాలయంలో గురువారం రాత్రి పార్టీ నాయకులు మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను అట్టహసంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఎస్.విజయ్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు అప్పిరెడ్డి మాణిక్యం తదితరులు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మండల తెలుగురైతు అధ్యక్షుడు పైల సూరిబాబు, మండల తెలుగుయువత అధ్యక్షుడు శెట్టి లోవ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నానాజీ, యర్రా కాశీ, జీరెడ్డి రాజుబాబు, పారుపల్లి దాసు, చింతకాయల శ్రీనివాస్, సుర్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట : మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను గొలుగొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏఎల్‌పురం, సీహెచ్.నాగాపురం, చోద్యం, గింజర్తి, పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు కేక్‌లు కట్‌చేసి పంచిపెట్టారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్, చోద్యం సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ, ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, టీడీపీ నాయకులు బొడ్డు జమీలు, బొప్పన ప్రసాద్, కొలగాని రామారావు, పెట్ల నారాయణమూర్తి, అప్పలనాయుడు, గొంప వాసు, లగుడు రాజు, రమేశ్, మువ్వల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

తూటిపాలలో మూడు వరి కుప్పలు దగ్ధం



మాకవరపాలెం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : తూటిపాలలో మూడు వరికుప్పలు గురువారం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కొల్లు కన్నమ్మనాయుడు, కొల్లి సత్తిబాబు అనే రైతులకు చెందిన వరి కుప్పలు కాలిపోయాయి. మరో రెండు రోజుల్లో వరికుప్పలను నూర్చుదాము అనుకుంటున్న తరుణంలో ఇలా జరిగిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని నష్టం వివరాలను సేకరించారు.

'సుభాష్ చంద్రబోస్ ధీశాలి'

కృష్ణాదేవిపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని హిమగిరి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎం.సత్తిబాబు అన్నారు. కృష్ణాదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, చోద్యం హైస్కూల్‌లలో గురువారం నేతాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీహరి, అదనపు ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు, హిమగిరి సొసైటీ ప్రొగ్రామ్ ఇన్‌చార్జ్ సీహెచ్‌వీఎస్ఆర్ ప్రసాద్, సనాతన సేవా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.మూలకొండయ్య, అల్లూరి జిల్లా బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు అరిమెల రాజు, లిఫ్ట్ రూరల్ సొసైటీ గౌరవాధ్యక్షుడు వి.అప్పారావు, ఉమన్ రైట్స్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు గమిరెడ్డి దారకొండ, హెచ్‌ఎం శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తూటిపాల పాఠశాలలో...

మాకవరపాలెం : తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాము ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నం డీఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతలు



నర్సీపట్నం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం డీఎస్పీగా పోతురెడ్డి శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా బొబ్బిలి డీఎస్పీగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఇంటలి జెన్స్ డీఎస్పీగా, ఎస్టీ ఎస్సీ సెల్ డీఎస్పీగా పనిచేసినట్టు చెప్పారు. 2017లో విశాఖలో భూముల ఆక్రమణలపై ప్రభుత్వం నియమించిన సిట్‌లో పనిచేసినట్టు వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. గంజాయి రవాణా కట్టడి, ట్రాఫిక్, సైబర్ నేరాల నియంత్రకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం విశాఖలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టీ, జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హాను మర్యాదపూర్వకంగా కలిశారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందిస్తున్న ప్రతినిధులు

నర్సీపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తురకబడి)లో పదో తరగతి చదువుతున్న అరవై మంది విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఏబీఎం విద్యా సంస్థల ప్రతినిధులు వీటిని సమకూర్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురందొరపాలెంలో పశు ఆరోగ్య శిబిరం

నర్సీపట్నం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గురందొరపాలెంలో గురువారం పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ ఏడీ డబ్ల్యూ రాంబాబు ఆధ్వర్యంలో పశువులకు పరీక్షలు జరిపారు. 35 పశువులకు గర్భకోశ శస్త్ర చికిత్సలు జరిపారు. గొర్రెలు, మేకలకు నట్ట నివారణ మందు పంపిణీ చేశారు. చెట్టుపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ కె.పుష్ప, పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో విశాఖ లయన్స్‌కు ప్రథమ స్థానం



తలపడుతున్న విశాఖ లయన్స్, శ్రీకాకుళం జట్లు

దేవరాపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగయ్యపేట శివారు సీతంపేటలో మరిడిమాంబ తీర్థం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విశాఖ లయన్స్ జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. బుధవారం తెల్లవారుజాము మూడు గంటల ఫ్లడ్ లైట్ల వెలుగులో ఈ పోటీలు జరిగాయి. 22 జట్లు పాల్గొని పోటీ పడగా, ప్రథమ స్థానం విశాఖ లయన్స్ జట్టు, రెండవ స్థానం శ్రీకాకుళం జిల్లా కోరట్ల, మూడు.. తూర్పు గోదావరి జిల్లా కాకినాడ, నాల్గో స్థానం దేవరాపల్లి మండలం బొడ్డపాడు జట్లు విజయం సాధించాయి. విజేతలకు వరుసగా రూ. 20 వేలు, రూ.15 వేలు, రూ.6 వేలు, రూ. 4వేలు ఉత్సవ కమిటీ సభ్యులు అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు బోను. అప్పలనాయుడు, రాజు, సూర్యప్రకాశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టుతో ప్రకృతి విధ్వంసం: సీపీఐ



ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

దేవరాపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలపూడి పంచాయతీ బల్లిపురం వద్ద అదాని కంపెనీ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డిరామునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను ఎంపిక చేసుకుని అదాని కంపెనీ పాగా వేయడానికి చూస్తోందన్నారు. 24 గిరిజన గ్రామాల ప్రజలు పోడు, జీడి పంట, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు చేపడితే రైవాడ జలాశయానికి ముప్పుతో పాటు గిరిజనుల మనోభావాలను దెబ్బతింటాయన్నారు. హైడ్రో ప్రాజెక్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. జిల్లా కార్యవర్గసభ్యులు అప్పలరాజు, సమితి సభ్యులు దేముడుబాబు, వేమల కన్నబాబు పాల్గొన్నారు.

సత్యనారాయణమూర్తి కొండకు పోటెత్తిన జనం



కొండపైకి వెళ్తున్న భక్తులు

దేవరాపల్లి, జనవరి23(ఆంధ్రజ్యోతి) మండలంలోని పెదనందిపల్లి వీరవెంకట సత్యనారాయణమూర్తి తీర్థం పురస్కరించుకుని గురువారం స్వామివారి కొండ భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు తాకిడి కనిపించింది. స్వామివారికి దర్శించుకునిపూజలు చేశారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

చోడవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురువారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, నేతాజీ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, టీహెచ్‌వో రాధాకృష్ణ, ఎన్ ఎస్ ఎస్ పీవోలు మాల్యాద్రి, రత్నభారతి, పిచ్చమ్మ, వి. అప్పలనాయుడు, రఫియుద్దీన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



చోడవరంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించిన ఘనత లోకేశ్‌దే

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు రూ. 5 లక్షలప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్‌కే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని చౌడువాడ పీహెచ్‌సీ ఆవరణలో ఏర్పాటు చేసిన లోకేశ్ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశంపార్టీ ధ్యేయమన్నారు. ముందుగా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నాయకులు పైలా ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేశ్, సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, జూరెడ్డి రాము పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

దేవరాపల్లి: మాడుగుల వెంకటేశ్వరస్వామి, పెదనందిపల్లి సత్యనారాయణమూర్తి ఆలయాల అభివృద్ధి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కోరినట్టు స్థానిక ఎమ్మెల్యే బండారు.సత్యనారాయణమూర్తి అన్నారు. మండల పరిధి పెదనందిపల్లిలో సత్యనారాయణమూర్తి తీర్థం సందర్భంగా గురువారం దర్శించుకున్నారు. అలాగే నారా లోకేశ్ పుట్టిన రోజు పురస్కరించుకుని కొండపై కేక్ కట్‌చేసి పురోహితులతో అభిషేకాలు చేయించారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి.రామానాయుడు, పైలాప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సూర్యనారాయణ, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, రామలింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు

చోడవరం: స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు కార్యాలయంలో గురువారం రాత్రి మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొడ్డేడ గంగాధర్, దేవరపల్లి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నాయకులు దేవరపల్లి వెంకట అప్పారావు, గంగాధర్‌లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాయుడు, శివాలయం చైర్మన్ గూనూరు సురేశ్, ఎర్రంశెట్టి చిన్న, సేనాపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జైతవరంలో...

చీడికాడ: మండలంలోని జైతవరంలో లోకేశ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. స్థానిక ఎంపీటీసీ పైల ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తినిపించారు.మాజీ సర్పంచ్ డోకల అక్కు నాయుడు, పైల వెంకటరమణ, రెడ్డి కాశీవిశ్వనాథం, కొనగళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంటలో..

రోలుగుంట: మండల కేంద్రంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు సుర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి నరసింహమూర్తి, పాలసంఘం అధ్యక్షుడు రుత్తల శ్రీనివాసరావు, ఐటీడీపీ మండల కన్వీనర్ బనికెల సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో..

మాడుగుల: మండల కేంద్రంలో టీడీపీ టౌన్‌పార్టీ అధ్యక్షుడు వద్దాది రంజిత్ వర్మ అధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ పుప్పాల అప్పరాజు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు అద్దెపల్లి జగ్గారావు కేక్‌ని కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక సెయింటన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. లోకేశ్ పేరున ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెక్కల కాశిబాబు, నందారపు సన్యాసిరావు, పుప్పాల రమేశ్, సూర్యనారాయణ రాజు, మరువాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాడుగుల వృద్ధాశ్రమంలో పండ్లు స్వీట్లు పంపిణీ చేస్తున్న నేతలు

గిరిజనుల మధ్య లోకేశ్ జన్మదిన వేడుకలు



చలిసింగంలో గిరిజనులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రాజు

రావికమతం: విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు చలిసింగం గ్రామ గిరిజనుల మధ్య ఘనంగా జరిగాయి. గురువారం ఈ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, కలెక్టరు విజయకృష్ణన్ , జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు తదితరులు గిరిజనులతో కేక్ కట్ చేయించి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా చలిసింగం గ్రామస్థులకు రహదారి కలనేరవేరిందన్నారు. గ్రామాన్ని అభివృద్ధిలో మోడల్‌గా తీర్చిదిద్దుతానన్నారు. జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు, టీడీపీ, జనసేన, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండనాయుడు,మైచర్ల నాయుడు,గూటాల చిన్న, చీమలపాడు సర్పంచ్ వంజరి గంగరాజు, కోట గోవిందరావు, వజ్రపు శివ, ఉగ్గిన శ్రీను పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి రోడ్డు సమస్య

రోలుగుంట, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో లోసింగిలో 41 మంది గిరిజనులకు ఇళ్ల పట్టాలు ఇచ్చినా రోడ్డు సౌకర్యం లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గురువారం గ్రామానికి వచ్చిన కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌కు గిరిజన సంఘం నాయకులు కె.గోవిందరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. రావికమతం మండలం చీమలపాడును సందర్శించిన కలెక్టర్ అక్కడ నుంచి నాలుగు కిలో మీటర్ల దూరాన ఉన్న లోసింగికు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజుతో కలిసి చేరుకున్నారు. వీరికి గిరిజనులు స్వాగతం పలికారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కొత్త లోసింగిలో గిరిజనులకు ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే పాఠశాల నెలకొల్పాలని కోరారు. పెదగరువులో గిరిజనులు తమకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీఓ నాగేశ్వరరావు, డీటీ శంకరరావు, స్థానిక గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.



లోసింగిలో కలెక్టర్‌కు గిరిజన సమస్యలపై వినతి పత్రం ఇస్తున్న గిరిజన సంఘం నాయకులు

లేగ దూడల ప్రదర్శన



పెదగోగాడలో లేగదూడల ప్రదర్శన

చీడికాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదగోగాడలో గురువారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. పాడిరైతులు ఏడాదిలోపు వయస్సు గల దూడ పెయ్యిలను ప్రదర్శనకు తీసు కువచ్చారు. పశు సంవర్ధ కశాఖ ఏడీ చిట్టినాయుడు, ఆ శాఖ డీఎల్‌డీఏ సౌజన్య, ఖండివరం పశువైద్యాధికారి డా.గణేశ్, టీడీపీ నాయకులు రెడ్డి రాము తదితరులు పరిశీలించారు. దారపు జగన్నాథం పెయ్యికి మొదటి బహుమతి, నౌడు కనకం పెయ్యికి ద్వితీయ, బండారు కనకానికి చెందిన పెయ్యిని తృతీయ స్థానానికి ఎంపికచేశారు. అనంతరం సర్పంచ్ పైల అచ్చియ్యమ్మ, తురువోలు ఎంపీటీసీ సభ్యుడు బీళ్ల కోటేశ్వరరావు అం దించారు ఈ శిబిరంలో స్థానిక పశువైద్యాధికారి కె.రాఘవమ్మ, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు రైవాడ జలాశయ చైర్మన్ ప్రమాణ స్వీకారం

దేవరాపల్లి, జనవరి23(ఆంధ్రజ్యోతి) రైవాడ జలాశయ చైర్మన్‌గా పోతల పాత్రునాయుడు శుక్రవారం ప్రమాణ స్వీకార కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ కోరారు. గురువారం రైవాడ అతిథి గృహం వద్ద సమావేశమయ్యారు.ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే బండారుసత్యనా రాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్‌రాజు, హౌసింగ్ బోర్డు చైర్మన్ తాతయ్యబాబు తదితరులు పాల్గొంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కె.కోటపాడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలి పారు. కె. కోటపాడు, చౌడువాడ, గొండుపాలెం, గుల్లేపల్లి, ఎ.కోడూరు, మేడిచర్ల, ఆర్ఎన్‌పాలెం, దాలివలస, గొట్లాం, కె. సంతపాలెం, ఆర్లి, భీమవరం, పైడంపేట తదితరగ్రామాలవినియోగదారులుసహకరించాలన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

దేవరాపల్లి,జనవరి23(ఆంధ్రజ్యోతి):మండలంలోని వేచలం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నర్సింహమూర్తి, రెడ్డిబలరాం, ట్రస్ట్‌చైర్మన్ వెంకటరావు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: కొరువాడ జడ్పీ పాఠశాల అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 27 మంది పదో తరగతి విద్యార్థులకు ఎస్సీఈఆర్టీ, డీసీఈబీ స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్ఎం ఆ కమల కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వరహాపురంలో ఎడ్ల పరుగు పోటీలు

చీడికాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో వరహాపురంలో శుక్రవారం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించనున్నట్టు ఆ గ్రామ ఉత్సవ కమిటీ తెలిపింది.గ్రామంలోసీతారాములవారి తీర్థం పుర స్కరించుకుని ఉదయం 9గంటలకు ముగ్గుల పోటీలు, మధ్యాహ్నం 3కు ఎడ్ల పరుగు పోటీలుంటాయన్నారు.


అరకులో కేక్ కట్‌చేస్తున్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్నుదొర, నాయకులు


హుకుంపేట: పనసపుట్టులో జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్..


పాడేరులో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ ఇన్‌చార్జి ఈశ్వరి, తదితరులు

మంత్రి లోకేశ్ నేతృత్వంలో రాష్ట్రాభివృద్ధి

యువనేత పుట్టిన రోజు వేడుకల్లో టీడీపీ నేతలు

పాడేరురూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆపార్టీ నేతలు అన్నారు. లోకేశ్ 42వ జన్మదిన వేడుకలను పాడేరులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నాయకులు స్థానిక మోదకొండమ్మ ఆలయంలో లోకేశ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, తెలుగు యువత అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, పాడేరు ఎంపీపీ ప ఎస్.రత్నకుమారి, వైస్ ఎంపీపీ జి.శివకుమార్, పార్టీ మండల అధ్యక్షులు కె.రామునాయుడు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.సుండ్రుపుట్టు షిర్డీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పాత పాడేరు ఎంపీపీ స్కూల్లో 90 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 120 మంది రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎం.మణికుమారి, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ వి.కాంతమ్మ, టూరిజం డైరెక్టర్ కె.రమేష్ నాయుడు, నాయకులు కోడా వెంకట సురేశ్ కుమార్, ఉల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ సారథ్యంలో పార్టీ బలోపేతం: జీసీసీ చైర్మన్

హుకుంపేట: మండలంలోని పాతకోట పంచాయతీ పనసపుట్టులో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఆయన కేక్ కట్ చేసి పార్టీ నేతలు, కార్యకర్తలకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులకు చీరలు, బాలింతలకు బేబీ కిట్లు డీఎంహెచ్‌వో జమాల బాషా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మంత్రి వేడుకలు పురస్కరించుకుని గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ సారథ్యంలో పార్టీ బలోపేతం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ కిల్లో రమేశ్ నాయుడు టీడీపీ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, మాజీ జీసీసీ చైర్మన్ లక్ష్మణుడు, టీడీపీ మండల అధ్యక్షులు తులసీరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు సాగరి వసంత కుమారి, సర్పంచ్‌లు పాండు రంగస్వామి జ్ఞానప్రకాశ్, శశిభూషణ్ నాయుడు సత్యనారాయణ, రమణ ఎంపీటీసీ సభ్యులు కొమ్మ రమ, నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


ధారకొండలో రోగులకు రొట్టెల పంపిణీ

కొయ్యూరులో..

కొయ్యూరు: కష్టకాలంలో ఉన్న టీడీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా పాదయాత్ర ద్వారా పార్టీని ప్రజలకు చేరువ చేసిన నేత లోకేశ్ అని వక్తలు కొనియాడారు. టీడీపీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర మంత్రి, నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ ఎస్‌టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామూర్తి, మండల అధ్యక్షుడు గొలుసింగి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొయ్యూరులో నిర్వహించారు. ఇందులో భాగంగా సాయిబాబా ఆలయంలో లోకేశ్ పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రోగులకు పండ్లు, పాలు రొట్టెలు పంపిణీ చేశారు. పేదలకు వస్త్రదానం విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే, కొయ్యూరు, కంఠారం, బాలారం, రేవళ్ళ తోటలూరు, తదితర గ్రామాలలో లోకేశ్ బర్త్‌డేను ఘనంగా నిర్వహించారు. నాయకులు మాకాడ బాలరాజు, కాకురు చంద్రరావు, మేడిబోయిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

ధారకొండలో..

సీలేరు: జీకేవీధి మండలం ధారకొండలో నారా లోకేశ్ పుట్టిన రోజు పురస్కరించుకుని స్థానిక కమ్యూనిటీ హాలులో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు పోతురాజు గోవిందరాజు ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. కూటమి నాయకులు బైశెట్టి సుందరరావు, తగ్గి బంగార్రాజు, శోభ జగన్ పాల్గొన్నారు.

అరకులోయలో బైక్‌ర్యాలీ

అరకులోయ: మానవవనరుల అభివృద్ధి, ఐటీ శాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్‌చేసి లోకేశ్‌కు మద్దతుగా పట్టణంలో బైక్‌ర్యాలీని చేపట్టారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. టీడీపీ అరకు అసంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర, పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు లోకేశ్ భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

దుంబ్రిగుడ మండలంలో

దుంబ్రిగుడ: మండంలోని కించుమండలో టీడీపీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కేక్ కట్‌చేసి లోకేశ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. నాయకులు, మాజీ సర్పంచులు భీమ్ నాయుడు, దాసుబాబు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జీకేవీధిలో..

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి టీడీపీ నాయకులు కేక్‌ని కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. అలాగే రాత సామ గ్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బలరామ్, జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేశ్, ఎంపీటీసీ సభ్యురాలు రీమల రాజేశ్వరి, జనసేన నాయకులు నాగేశ్వరరావు, కల్యాణి, బుజ్జిబాబు, సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు పాల్గొన్నారు.


పాడేరులో లోకేశ్ పేరిట సాయిబాబా ఆలయంలో పూజలు


కొయ్యూరులో కేక్ కట్ చేస్తున్న నేతలు


జీకే వీధి పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


దుంబ్రిగుడు మండలం కించుమండలో కేక్ కట్ చేస్తున్న నేతలు

జిల్లాలో 28,583 జన్‌మన్ పక్కా గృహాలు మంజూరు

హౌసింగ్ పీడీ బి. బాబు


గృహ లబ్ధిదారులతో మాట్లాడుతున్న పీడీ బాబు

చింతపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు పీఎం జన్ మన్ పథకంలో 28,583 పక్కా గృహాలు మంజూరైనట్టు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాబు అన్నారు. గురువారం మండలంలోని ఎ. శనివారం పక్కా గృహాల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో పీఎం జన్‌మన్ పథకంలో అత్యధిక సంఖ్యలో పక్కా గృహాలు మంజూరయ్యాయన్నారు. రెండు విడతల్లో 25,578 పక్కా గృహాలు మంజూరుకాగా, కలెక్టర్ దినేశ్ కుమార్ ప్రత్యేక చొరవతో మూడో విడతగా అదనంగా 3,005 గృహాలను మంజూరు చేశారన్నారు. ఒక్కొక్క పక్కా గృహం నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.39లక్షల నిధులను మంజూరు చేస్తుందన్నారు. పీఎం గ్రామీణ పథకం(పీఎంఏవై) పక్కా గృహాలకు రూ.1.80లక్షల నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. నిధుల కొరతలేదని, పక్కా గృహం నిర్మించుకున్న వారం రోజుల్లోనే లబ్ధిదారుని వ్యక్తిగత ఖాతాలో నిధులు జమచేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కె. రమణబాబు, వర్కు ఇన్‌స్పెక్టర్ రాజారావు, సర్పంచ్ పేట్ల రాజుబాబు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు అరకులోయ విద్యార్థి ఎంపిక



దేశాయ్‌ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్, తదితరులు

అరకులోయ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి జూని యర్ పురుషుల విభాగంలో విలువిద్య చాంపియన్‌షిప్ పోటీలకు స్థానిక డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎస్.దేశాయ్ ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్‌కుమార్ నాయక్ తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి పోటీలలో దేశాయి ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. ఈ నెల 25వ తేదీన విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా దేశాయ్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు స్పోర్ట్సు ఇన్‌చార్జి నాగబాబు, పీడీ ఎస్. అప్పారావు, ఎన్ ఎస్ఎస్ పీవోలు విజయలక్ష్మి, అనితకుమారిఅభినందించారు.

భూసార పరీక్షలతో మెరుగైన ఫలితాలు


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి నంద్

పాడేరురూరల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా సాగుకు అవసరమైన పోషకా లు అందిస్తే మెరుగైన రాబడి సమకూరుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఎన్‌డీఎస్.నంద్ అన్నారు. ఎమిర్హా 2.0 ప్రాజెక్టులో భాగంగా స్థానిక జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం డిజిటల్ గ్రీన్, ఉద్యానశాఖల ఆధ్వర్యంలో పంచాయతీ హార్టికల్చర్, వ్యవసాయ అసిస్టెంట్లకు మట్టి పరీక్ష విధానాలు, పసుపు ఉత్పత్తి నాణ్యతపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానశాఖాధికారి రమేశ్‌కుమార్ మాట్లాడుతూ పసుపు ఉత్పత్తిని మార్కెటింగ్ చేయడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రైతు సాధికార సంస్థ జిల్లా మేనేజర్ ఎల్.భాస్కరరావు ఫిబ్రవరిలో ప్రత్యేక పసుపు కొనుగోలు, అమ్మకందారుల సమావేశం సంబంధించి ప్రణాళికను ప్రకటించారు. డిజిటల్ గ్రీన్ ప్రతినిధి జి.శ్రీకాంత్, స్పైసెస్ బోర్డు ప్రతినిధి కళ్యాణి, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు, హుకుంపేట, దుంబ్రిగుడ మండలాల్లో హార్టికల్చర్, వ్యవసాయసిబ్బందిఉన్నారు.

మంత్రి సంధ్యారాణి దృష్టికి సమస్యలు


సంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతి ఇస్తున్న అనంతగిరి టీడీపీ నాయకులు

అనంతగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై గిరిజన సంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణికి టీడీపీ మండల అధ్యక్షుడు ఎ.బుజ్జిబాబు, కార్యవర్గ సభ్యుడు మోస్య జోగులు వినతి పత్రమిచ్చారు. సాలూరులోని ఆమె నివాసంలోని వద్ద గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. బరజోల 400 మీ టర్ల సీసీ రోడ్డు, హెక్టగుడ వంతెన, మర్ధగుడ నుంచి జామిగుడ మీదుగా కమల పురం ఎగువశోభ వరకు రోడ్డు, అనంతగిరి యూనియన్ బ్యాంక్ నుంచి ఘాట్‌గూడ, దిగువశోభ, పోర్నపోదోర్ రోడ్డు, సింగర్బ నుంచి కపటివలస మీదుగా బల్యగుడ వరకు రోడ్డు, కొండిబలో సీసీరోడ్డు మంజూరు చేయాలని కోరుతూ వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలోని నాయకులు దయానిధి, సుబ్బారావు, పి.జగన్ పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి


నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు

పాడేరురూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. టీఎన్ రసూల్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుభాష్ చం ద్రబోస్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి.రమేష్ బాబు, పి.కోటేశ్వర రావు, ఎ.మురళీధరరావు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్.విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికినివాళులు అర్పించారు. నేతాజీ గొప్పతాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. భీమ్‌నాయుడు, కె.జె.రామారావు, కేశవరావు, కేశవ, రాజేష్, కొండబాబు, దిలీఫ్ కుమార్, మహేశ్వరి, గంగాభవాని , అరుణ, వసంతకుమారి పాల్గొన్నారు.

మాచ్‌ఖండ్‌లో విదేశీ పర్యాటకుల సందడి


సంతలో బొండా జాతి మహిళలతో ఇటలీ దేశస్తులు

ముంచంగిపుట్టు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం మాచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టు పరిధి ఒనకడిల్లీ వారపు సంతలో గురువారం విదేశీ పర్యాటకులు సందడి చేశారు. ఇటలీనుంచి సుమారు 170 మంది ప్రత్యేక బస్సులలో ఒనకడిల్లీ వచ్చారు. సంతకు వచ్చిన బొండా జాతి ఆదివాసీలతో ముచ్చటించారు. వారి జీవన విధానం, వేషధారణ, సాంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. బొండా జాతీయులతోఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపించారు. డుడుమ జలపాతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో గల ప్రకృతి సోయగాలను విదేశీ పర్యాటకులు సందర్శించారు. ప్రత్యేకంగా బొండా జాతీయుల జీవన విధానం చూసేందుకు గాను ఈ ప్రాంతానికి వచ్చినట్లు వారు చెప్పారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చింతపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జీకేవీధి, చింతపల్లి మండలాల్లో శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పాడేరు ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎస్ఎం అప్పారావు తెలిపారు. అన్నవరం, లోతుగెడ్డ, బలపం, రింతాడ, సంకాడ, పెదవలస పంచాయతీల పరిధిలో విద్యుత్ లైన్‌లు మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి: సీఐ


పెదవలసలో మాట్లాడుతున్న సీఐ వర ప్రసాద్

గూడెంకొత్తవీధి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వాహన చోదకులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక సీఐ వర ప్రసాద్ అన్నారు. గురువారం పెదవలస గ్రామ పంచాయతీలో ద్విచక్రవాహనదారులకు చాక్లెట్లు పంపిణీచేసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సర్వీసు వాహనాలు పూర్తి స్థాయి రికార్డు కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించిన ప్రయాణికులతో వాహనాలను నడపరాదన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో వారపు సంతలో అవగాహన కల్పించారు. సంత జాతీయ రహదారికి సంత నిర్వహించడంతో రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. పెద్ద, ఖాళీ స్థలంలో సంత కొనసాగించాలని వ్యాపారులకు సూచించారు.

హెల్మెట్ ధరించాలి

సీలేరు: బైకులు నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జీకేవీధి సీఐ వరప్రసాద్ అన్నారు. జీకే వీధి మండలం ధారకొండ, గుమ్మిరేవేల పంచాయతీల్లో గురువారం సీఐ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ధారకొండ నుంచి గుమ్మిరేవుల మార్గం మధ్యలో హెల్మెట్ లేకుండా బైకులు నడుపుతున్న యువతకు అవగాహన కల్పించారు.

గిరిజనుల నిరసన


ఏకలవ్య పాఠశాల ఎదుట ఆందోళన చేపడుతున్న గిరిజనులు

దుంబ్రిగుడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏకలవ్య పాఠశాల భవనం నిర్మాణానికి భూములిచ్చిన బాధిత గిరిజనులు తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం పాఠశాల భవనం ఎదుట కంచె వేసి నిరసన చేపట్టారు. తమకు ఉపాధి కల్పిస్తామన్న హామీతోనే సాగు చేసుకుంటున్న భూములను పాఠశాలకు ఇచ్చామన్నారు.అయితే ఇప్పటికీ తమకు ఎటువంటి ఉద్యోగం పాఠశాలలో కల్పించలేదని వాపోయారు. తక్షణమే తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

క్షయ నియంత్రణపై ప్రచారం


విద్యార్థులతో ఆయుర్వేద పరిశోధన కేంద్రం సిబ్బంది

పెదబయలు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం, మందులతో క్షయ వ్యాధిని నివారించవచ్చునని విజయవాడ ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ డాక్టర్ ఎం.ఎస్.జి ప్రియ అన్నారు. క్షయ నిర్మూలన ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కుమ్మరిపుట్టు వైటీసీలో నిర్వహిస్తున్న సదస్సులో ముంచింగిపుట్టు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తగు సూచనలు అందించారు. వ్యాధిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని విద్యార్థినులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.కేశవరావు, పరిశోధన కేంద్రం సిబ్బంది జి.జ్యోతి, టి.సురేస్ తదితరులు పాల్గొన్నారు.

'కూటమి పాలనలో పంచాయతీలకు పెద్దపీట'

చింతపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టీడీపీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పంచాయతీకి మంజూరైన నిధులు దారిమళ్లించి అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రక్షిత మంచి నీటి పథకాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇకనైనా వైసీపీ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, నాయకులు రీమల ఆనందరావు, శెట్టి నాగేశ్వరరావు, ఈశ్వరమ్మ, అబ్బాయినాయుడు పాల్గొన్నారు.

సెల్ టవర్ల స్థలాల జాయింట్ సర్వే వేగవంతం: కలెక్టర్


అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

పాడేరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అధికారులు సమన్వయంతో సెల్ టవర్ల స్థలాల జాయింట్ సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. తన కార్యాలయంలో నుంచి గురువారం ఐటీడీఏల పీవోలు, సబ్‌కలెక్టర్లు, అటవీ, రెవెన్యూ శాఖలు, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ నెట్ వర్క్‌ల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సెల్ టవర్ల నిర్మాణానికి సంబంధించిన స్థలాలను పరిశీలించి, సమగ్ర సర్వే చేపట్టి తమకు ప్రతిపాదిస్తే, జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి అందుకు అనుమతులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్‌పటేల్ డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖల ఈఈలు కె.వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ టి.కొండయ్యపడాల్, సెల్ నెట్‌వర్క్‌ల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో 1670 దరఖాస్తుల స్వీకరణ

ముంచంగిపుట్టు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో 23 పంచాయతీల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 1670 భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ నర్సమ్మ తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను గ్రామ సచివాలయాల్లో ఆన్‌లైన్ సిబ్బందికి చేయాలన్నారు.

చందాలతో ఆలయ మరమ్మతులు

దుంబ్రిగుడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):మండలంలోని తూటంగి పంచాయతీ గేదలబందలో త్రిమూర్తుల ఆలయ ప్రాంగణాన్ని గ్రామస్థులు చందాలు వేసుకుని మరమ్మతులు చేపట్టారు. 43 ఏళ్ల చరిత్రగల ఆలయంమరమ్మతులు గురైంది. దీంతో చందాల రూపంలో రూ. 30 వేలు సేకరించి మరమ్మతులు చేపట్టారు.

కొండిభలో తాగునీటి సమస్య పరిష్కారం

జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

అనంతగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల కిందట కొండిభ గ్రామస్థులకు తాగునీటి సమస్యపై ఇచ్చిన హామీని నెరవేర్చడం ఆనందంగా ఉందని జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలోని కొండిభ పంచాయతీ కేంద్రంలో రూ.11 లక్షలు, టోకూరులో రూ.10 లక్షల జడ్పీ నిధులతో నిర్మించిన తాగునీటి పథకాలను జడ్పీ చైర్‌పర్సన్, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గురువారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడారు. మూడేళ్ల కిందట గ్రామమానికి వచ్చినప్పుడు తాగునీటి సమస్య గుర్తించినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో నిధులు విడుదల చేసిన తాగునీటి పథకాలు పూర్తి చేసినట్టు చెప్పారు. ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ..గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీసరి గంగరాజు, సర్పంచులు పున్నమ్మ, మోస్య, స్వామి పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా గిరిజన గ్రామాల అభివృద్ధి

పార్టీలకు అతీతంగా గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలోని కాశీపట్నం పంచాయతీ సీతంపేటకు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టేవిధంగా అధి కారులు కృషిచేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలికవసతులకు పాటు పడతామన్నారు. ప్రభుత్వం సహకారంతో అరకు నియోజకవర్గాన్ని అభివృద్ధిబాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి, ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్లు అప్పారావు, కొర్రా సూర్యనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు మదీనా, తదితరులు పాల్గొన్నారు.


సీతంపేటలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మత్స్యలింగం, జడ్పీచైర్‌పర్సన్ సుభద్ర, తదితరులు

గవరపాలెం గౌరమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలన

▸ నిర్వాహకులకు సూచనలు చేసిన డీఎస్పీ శ్రావణి



ఉత్సవ కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రావణి

అనకాపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఈ నెల 25వ తేదీ శనివారం జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు గురువారం సాయంత్రం చర్చించారు. ఇందులో భాగంగా సతకంపట్టులోని ఆలయం వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.అప్పారావు, సీఐలు టీవీ విజయ్‌కుమార్, ఎం.వెంకట నారాయణ తదితరులు ఇక్కడికి విచ్చేశారు. తొలుత గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులతో మాట్లాడారు. ఉత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా కమిటీ ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అన్ని ప్రాంతాల్లో తాము కూడా బందోబస్తును పటిష్టం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, కమిటీ ప్రతినిధులు కొణతాల ప్రసాద్, కొణతాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు'



తుమ్మపాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

తుమ్మపాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మేజర్ పంచాయతీ తుమ్మపాల చినబాబు కాలనీలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు, అధికారులు రాజీపడితే సహించేది లేదని స్పష్టం చేశారు. అధిక జనాభా గల తుమ్మపాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ వేణుగోపాల్, ఏఈ బాలాజీ, నాయకులు చదరం నాగేశ్వరరావు, కర్రి బాబి, పీలా తాతునాయుడు, రాపేటి రామ్‌కుమార్, పీలా సీతారాం, ఆడారి గోవిందరావు, పీలా విశ్వేశ్వరరావు, కోన దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు స్టాప్ బోర్డులు అందించిన 'సాగర్' సంస్థ



పోలీసులకు స్టాప్ బోర్డులు అందిస్తున్న సాగర్ సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం

కశింకోట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : బయ్యవరంలో గల సాగర్ సిమెంటు యాజమాన్యం ట్రాఫిక్ నిబంధనలతో స్టాప్ బోర్డులను రూపొందించింది. వీటిని గురువారం సీఐ అల్లు స్వామినాయుడుకు కంపెనీ జనరల్ మేనేజర్ ఎస్.వి.ప్రసాదరావు అందజేశారు. పోలీసుల విజ్ఞాపన మేరకు వీటిని సమకూర్చినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మనోజ్‌కుమార్, లక్ష్మణరావు, కంపెనీ ఏజీఎం (హెచ్ఆర్) పి.వి.పాండురంగారావు, సెక్యూరిటీ ఆఫీసర్ పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నివాసాలు లేనిచోట సీసీ రోడ్డు వద్దు

- దేశపాత్రునిపాలెం గ్రామస్థులు విజ్ఞప్తి



సీసీ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించిన మట్టిరోడ్డు ఇదే

పరవాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : నివాసాలు లేనిచోట సీసీ రోడ్డు ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయడం తగదని, తక్షణమే సదరు పనులు ప్రారంభం కాకుండా చర్యలు చేపట్టాలని దేశపాత్రునిపాలెం గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే.. జీవీఎంసీ 79వ వార్డు పరిధి ఉక్కునగరానికి ఆనుకొని సరిహద్దులో మట్టి రోడ్డు ఉంది. సదరు రోడ్డును అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ నుంచి రూ.15 లక్షలను మంజూరు చేశారు. ఈ నెల 26న ఈ పనులకు అధికారులు శంకుస్థాపన చేయనున్నారు. ఈ విషయం గ్రామస్థుల దృష్టికి వెళ్లింది. నివాస గృహాలు లేని చోట సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం సమంజసం కాదని గ్రామస్థులు మండి పడుతున్నారు. దేశపాత్రునిపాలెంలో చాలా రహదారులు అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, జీవీఎంసీఅధికారులు వెంటనే స్పందించాల్సిందిగా వారు కోరారు.

డ్రైనేజీల్లో చెత్తా చెదారం తొలగింపు



బాబా ఆలయానికి వెళ్లే జంక్షన్ కాలువ శుభ్రం చేస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనకాపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి) : పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జీవీఎంసీ అనకాపల్లి జోన్ పారిశుధ్య కార్మికులు తొలగించారు. 'మురుగు పారదు... కంపు వదలదు' శీర్షికతో బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా శానిటేషన్ విభాగం సూపర్‌వైజర్ ఆర్.రవికుమార్ సిబ్బందితో పలు ప్రాంతాల్లో కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు సజావుగా మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు.

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

▸ వాడవాడలా కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచిపెట్టిన టీడీపీ శ్రేణులు

▸ ఆలయాల్లో పూజలు ▸ పలుచోట్ల సేవా కార్యక్రమాలు



వెంకుపాలెంలో వృద్ధురాలికి కేక్ తినిపిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ

కొత్తూరు, జనవరి 23 : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి మండలంలోని వెంకుపాలెం కాలనీలో గల ఓల్డేజ్ హోంలో ఈ వేడుకలు మిన్నంటాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధుల సమక్షంలో జన్మదిన కేక్ కట్‌చేసి, స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ నాయకులు సునీల్, నర్సింగ్, రాము, పృథ్వి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని జట్టపురెడ్డి తునిగ్రామంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు హాజరై కేక్ కట్‌చేశారు. తెలుగుయువత నాయకులు షేక్ దర్గా, సిదిరెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, ఉగ్గిన రమణమూర్తి, కాండ్రేగుల సతీశ్, ఉల్లింగల రమేశ్, నయినంశెట్టి రమణారావు, ఎస్‌కే బాబర్, మేడిశెట్టి నాగ అప్పారావు, మజ్జి శ్రీకర్, మజ్జి కుమార్, కోన నర్సింగరావు, జెర్రిపోతుల నూకునాయుడు తదితరులు పాల్గొన్నారు.



కశింకోట మండలం జట్టపురెడ్డి తునిలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు

లంకెలపాలెం: మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఇక్కడి టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్‌చేశారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ నాయకులు మాడిశ వెంకటరావు, యర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, కర్రి జువ్వాలు, యర్రా అప్పలరాజు, గుర్రం నాయుడు, పీవీఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్‌కు సీఎం రమేశ్, రామ్మోహన్ శుభాకాంక్షలు



దావోస్‌లో లోకేశ్‌తో ఎంపీ రమేష్, మంత్రి రామ్మోహన్

అనకాపల్లి, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌కు దావోస్‌లో పలువురు నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి గురువారం లోకేశ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు 'శ్రద్ధ వహించండి'

▸ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల, రవాణాశాఖ అధికారులు

అనకాపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత రింగురోడ్డు జంక్షన్ వద్ద జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణలు జెండా ఊపి ప్రారంభించారు. మెయిన్ రోడ్డు మీదుగా నెహ్రూచౌక్ వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది రహదారి భద్రత ప్రచారానికి సంబంధించి 'శ్రద్ధ వహించండి' అనే నినాదంతో జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు చేపడుతున్నామన్నారు. రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హెల్మెట్‌ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ చిన్నపాటి శ్రద్ధ తీసుకుంటే ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమావళిని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖాధికారి జి.మనోహర్, ఆర్అండ్‌బీ ఈఈ రమేష్, ఆర్డీవో షేక్ ఆయిషా, ట్రాఫిక్ సీఐ ఎం.వెంకట నారాయణ, పట్టణ సీఐ టీవీ విజయ్‌కుమార్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరిని దర్శించుకున్న స్వామిజీ



స్వామిజీని సత్కరించిన కమిటీ ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని మైసూర్ అవదూత, దత్త పీఠాధిపతి జగద్గురు ఉత్తరాధికారి దత్తవిజయానంద తీర్థస్వామిజీ గురువారం సందర్శించారు. ముందుగా వాసవీమాతను దర్శించుకుని గోమాతకు పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ గుడిలో భగవంతుడ్ని దర్శనం చేసుకుంటే ఆరోగ్యం, ఐశ్వర్యం, క్రమశిక్షణ అన్ని ఇక్కడి నుంచే నేర్చుకోవచ్చునని వివరించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా శతజయంత్యుత్సవాల ముగింపు ఆహ్వాన పత్రాలను స్వామిజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కోచైర్మన్ డాక్టర్ గ్రంధి శేషుకుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, వుప్పల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తీర్థాల కోలాహలం



వెదుళ్లనరవలో ముత్యమాంబను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సబ్బవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం తీర్థాలను ఘనంగా నిర్వహించారు. ఆదిరెడ్డిపాలెం, టెక్కలిపాలెం గ్రామాల్లో జరిగిన సీతారామల తీర్థానికి, జీవీఎంసీ 88వ వార్డు పరిధి వెదళ్ళనరవలో జరిగిన ముత్యామాంబ అమ్మవారి తీర్థానికి భారీగా భక్తజనం తరలి వచ్చారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి ఆయా ఆలయాల్లో పూజలు జరిపారు. సాయంత్రం నిర్వహించిన చిడతల భజనలు, కోలాటాలు, నేల డ్యాన్సలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వెదుళ్లనరవలో ముత్యమాంబ అమ్మవారిని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు దర్శించుకొన్నారు. ఆదిరెడ్డిపాలెంలో వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, ఎంపీటీసీ బైలపూడి దేముడుబాబు, కొటాన రాము, కూటమి నాయకులు ఇందలి వెంకటరమణ, కొటాన అప్పారావు, కొటాన రాము, ఉరుకూటి శ్రీను, ఒమ్మి రాము, బి. అప్పలరాజు, ఆర్పీ రాజు, ఆళ్ల శ్రీకాంత్, ఢిల్లీశ్వరరావు, ఎం.రాము, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ యాజమాన్య పద్ధతులతో చెరకు సేద్యం లాభసాటి

▸ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ ముకుందరావు



చెరకు సాగుపై ఒడిశా రైతుకలు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

అనకాపల్లి అగ్రికల్చర్, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి) : మంచి చెరకు రకాల ఎంపికతో పాటు ఉత్తమ యాజమాన్య పద్ధతులను పాటిస్తే చెరకు సాగు లాభసాటిగా మారగలదని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ సీహెచ్.ముకుందరావు అన్నారు. గురువారం పరిశోధన స్థానంలో ఒడిశా రాష్ట్రం నవరంగపూర్ జిల్లా నుంచి వచ్చిన 25 మంది చెరకు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ చెరకు రకాలు, యాజమాన్యం పద్ధతులు, యాంత్రీకరణ, బెల్లం విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై పది రోజుల శిక్షణ కార్యక్రమాల్లో ఈ రైతులు పాల్గొంటున్నారు. పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డి.ఆదిలక్ష్మి, పీవీకే జగన్నాథరావు, కె.వి.రమణమూర్తి, ఎం.విశాలాక్ష్మి, డి.ఉమామహేశ్వరరావులు వివిధ అంశాలపై వీరికి శిక్షణ ఇస్తున్నారు.

ప్రయాణం.. ప్రమాదం

▸ అత్యంత దారుణంగా వాడచీపురుపల్లి - నునపర్తి రహదారి

▸ రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనం

▸ గత ఐదేళ్లలో విస్మరించిన వైసీపీ ప్రభుత్వం

▸ అధికారులు తక్షణమే స్పందించాలని అంతా వేడుకోలు





గుంతలు పడి రాళ్లు తేలిన రహదారి

పరవాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వాడచీపురుపల్లి నుంచి వెంకటాపురం మీదుగా నునపర్తి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అత్యంత దారుణంగా తయారైంది. దారి పొడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో పాటు రాళ్లపైకి తేలి ఉన్నాయి. దీంతో ఇటుగా రాకపోకలు సాగించే వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ రహదారి నిర్వహణను గాలికి వదిలేయడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. కనీసం గోతులు పూడ్చే చర్యలు కూడా చేపట్టలేకపోయారు. వర్షాలు కురిసిన సమయాల్లో ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే హడలిపోతున్నారు. ఆయా గుంతల్లో వర్షపు నీరు చేరుతుండడంతో మరింత అధ్వానంగా తయారవుతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించాలంటే వణుకు పుడుతుందని అంటున్నారు. అలాగే ఈ రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోవడంతో విషపురుగుల సంచారం అధికంగా ఉందని భయాందోళన చెందుతున్నారు. ఇదిలావుంటే, ఈ రహదారిపై ప్రయాణం చేస్తుండడం వల్ల వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని మరికొందరు వాపోతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకునేవారు కరువయ్యారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరవాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : వాడ చీపురుపల్లి శివారు పోలిరెడ్డిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో బ్రేకర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయున్నామని ఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈకారణంగా వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం, దోసూరు పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని వివరించారు. వినియోగదారులంతా సహకరించాల్సిందిగా కోరారు.

గవరపాలెంలో ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు

అనకాపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి) : గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా గురువారం మళ్ల జగన్నాథం కల్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అత్యాధునిక పరికరాలతో వైద్యులు క్యాన్సర్ పరీక్షలు చేపట్టారు. పలువురికి ఉచితంగా మందులు అందజేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, వైద్యులు బ్రహ్మానాయుడు, మహిళా వైద్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఓఎన్‌డీసీ మార్కెటింగ్ విధానం పై అవగాహన అవసరం'



సదస్సులో మాట్లాడుతున్న గోవిందరావు

తుమ్మపాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ)లో మార్కెటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర నైపుణాభివృద్ధి సంస్థ జిల్లాఅధికారి ఎన్.గోవిందరావు సూచించారు. గురువారం ఇక్కడి గుండాల వద్ద పారిశ్రామికవేత్తలకు నిర్వహించిన ఓఎన్‌డీసీ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్రాండింగ్, రిజిస్ట్రేషన్, ప్యాకిం గ్ వంటి అంశాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం సంకల్ప పథకంలో భాగంగా ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

గుళ్లాటపై పోలీసులు దాడి

పరవాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రావాడ గ్రామ శివారులో గుళ్లాట నిర్వహిస్తున్న వ్యక్తిపై గురువారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు యర్రా నాగేశ్వరరావు నుంచి రూ.3800 నగదుతో పాటు గుళ్లాకు సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహాలక్ష్మి తెలిపారు.



కశింకోటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

కశింకోట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కశింకోటలో బీజేపీ, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబోష్ జీవితంలో ముఖ్య ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ అప్పారావు, ఎం.ఎం.నాయుడు, వీహెచ్‌పీ నాయకులు ఎస్.అప్పారావు, రాంబాబు, వై.ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : ఇక్కడి ఏఎంఏఎల్ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ జీవిత ఆశాలను, సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్‌కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ ఏఎస్ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, 2 అధికారులు సూరిబాబు, బీఎంవీపీ నాయుడు, సూపరింటెండెంట్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



ఏఎంఏఎల్ కళాశాలలో...

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కిరణ్ ఎంపిక


భరిణికాన కిరణ్

తుమ్మపాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌లో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరిగే 38వ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి తుమ్మపాల గ్రామానికి చెందిన భరిణికాన కిరణ్ ఎంపికైనట్టు విశాఖజిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు దాడి జయవీర్ ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మపాలలో కిరణ్ ప్రస్తుతం తుమ్మపాల క్రీడా మండలి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కిరణ్‌ను విశాఖ జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ఎల్ఎన్ శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రతినిధులు కర్రి అప్పారావు, కేఎం నాయుడు, తాడి శ్యామ్‌ప్రసాద్, మోటూరి నాగేశ్వరరావు, పీలా వీరునాయుడు, కర్రి సూర్యనారాయణ, కర్రి మాధవరావు, తదితరులు అభినందించారు.

జాతీయ తైక్వాండో పోటీల్లో జిల్లాకు మూడు పతకాలు


తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులతో కోచ్‌లు

చోడవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలోని రాజాజీపురం ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన 7వ జాతీయస్థాయి ఓపెన్ తైక్వాండో పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు మూడు పతకాలు పొందారు. విశాఖలోని ఆరిలోవకు చెందిన కొల్లిపర తన్విత్ సబ్ జూనియర్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం, 32 కిలోల విభాగంలో ఉదయ్ కాంస్య పతకం, వ్యక్తిగత కేడెట్ విభాగంలో చోడవరానికి చెందిన గండి కారుణ్య స్వర్ణ పతకం సాధించారు. వీరికి కోచ్‌లుగా కె.ప్రదీప్‌కుమార్, గండి శేఖర్‌బాబు వ్యవహరించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.హర్షవర్ధన్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి అభినందించారు.

డీపీటీవో పద్మావతికి ప్రశంసాపత్రం


ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పద్మావతి

అనకాపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎక్కువ శాతం సమయపాలనలో బస్సులు నడిపి ప్రథమ స్థానంలో నిలిచిన ఆర్టీసీ అనకాపల్లి డీపీటీవో కె.పద్మావతికి ప్రశంసాపత్రం లభించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అనకాపల్లి జిల్లా 95 శాతం కన్నా ఎక్కువ శాతం సమయపాలనలో బస్సులు నడిపి ప్రథమ స్థానంలో నిలిచినందుకు గురువారం ఆర్టీసీ వైస్ ఛైర్మన్, ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు నుంచి పద్మావతి ప్రశంసా పత్రం అందుకున్నారని అనకాపల్లి డిపో ఇన్‌చార్జి డీఎం రవిచంద్ర తెలిపారు.

మార్చిలోగా నిధులు ఖర్చు చేయాలి

- జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నారాయణమూర్తి

విశాఖపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పథకాలకు మంజూరుచేసిన నిధులు వచ్చే మార్చి నెలాఖరులోగా ఖర్చుచేయాలని సీఈవో పి. నారాయణమూర్తి స్పష్టంచేశారు. గురువారం జడ్పీ హాలులో ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎంపీడీవోలు, ఏవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థంగా అమలుచేయడానికి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మండలాల్లో అన్ని రికార్డులు కచ్చితంగా నిర్వహించాలని, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. బిల్లుల చెల్లింపుల కోసం ఈ-గ్రామ్ స్వరాజ్ ప్లాట్‌ఫాంను వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నకిలీ మహిళా ఐఏఎస్!

- ఉద్యోగాలిప్పిస్తానని పలువురి నుంచి డబ్బులు వసూలు
- బాధితుల ఫిర్యాదుతో ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు


నకిలీ ఐఏఎస్ అధికారి అమృత భాగ్యరేఖ

విశాఖపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఐఏఎస్ అధికారినంటూ పలువురిని మోసగించి డబ్బులు వసూలు చేస్తున్న మహిళతోపాటు ఆమె భర్తను నగర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. అమృత భాగ్యరేఖ అనే మహిళ ట్రైనీ ఐఏఎస్ అధికారినంటూ ఎంవీపీ కాలనీలో ఒక ఇల్లు అద్దెకు తీసుకుంది. ఆమె భర్తతో కలిసి కొంతకాలంగా హడావుడి చేయడం ప్రారంభించింది. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలిప్పిస్తామంటూ పలువురి నుంచి దంపతులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతిరోజూ చాలామంది వచ్చిపోతుండడంతో ఇంటి యజమానికి అనుమానం కలిగింది. ఆరా తీయగా ఉద్యోగాల కోసం వచ్చివెళుతున్నట్టు తెలిసి షాక్‌కు గురయ్యారు. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చికి ఇంటి యజమాని ఫోన్ చేసి ఫిర్యాదుచేసినట్టు సమాచారం. సీపీ ఆదేశాలతో ఎంవీపీ పోలీసులు ఆమె ఉంటున్న ఇంటికి వెళ్లి విచారించగా, ఆమె నకిలీ ఐఏఎస్‌గా తేలింది. దీంతో దంపతులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది. ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చిన వారిని కూడా పోలీసులు విచారిస్తున్నట్టు సమాచారం. దీనిపై ఎంవీపీ పోలీస్‌స్టేషన్ అధికారులు గోప్యత పాటిస్తుండడంతో సీపీ శంఖబ్రతబాగ్చిని వివరణ కోరగా నకిలీ ఐఏఎస్‌తోపాటు ఆమె భర్తపై ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు వసూలుచేసినట్టు ఫిర్యాదు అందినమాట వాస్తవమేనన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తివివరాలను వెల్లడిస్తామని సీపీ తెలిపారు.

యథేచ్ఛగా పారిశ్రామిక వ్యర్థాలు డంపింగ్


రహదారిపై పడేసిన పారిశ్రామిక వ్యర్థాలు


తాడి సమీపంలో కాలుతున్న రసాయన వ్యర్థాలు

- దహనం చేస్తుండడంతో పర్యావరణం కలుషితం
- పట్టించుకోని అధికారులు

పరవాడ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో పరిశ్రమల ఏర్పాటుతో కాలుష్యం కూడా పెరిగిపోతున్నది. ఫార్మాసిటీతోపాటు స్థానిక ఇండస్ట్రీయల్ పార్కులోని పలు కంపెనీల్లో ఉత్పత్తుల తయారీ సమయంలో వెలువడే వ్యర్థాలను సంబంధిత యాజమాన్యాలు ప్రధాన రహదారుల వెంట డంపింగ్ చేస్తున్నాయి. పరవాడ సర్వే నంబర్ 11లోని కొండ ప్రాంతంలో కూడా వ్యర్థాలను పారబోస్తున్నారు. డంపింగ్ చేస్తున్నారు. అంతేకాక వ్యర్థాలకు నిప్పు పెడుతుండడంతో విషవాయువులు వెలువడుతూ స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

ఇది నిత్యకృత్యంగా మారినప్పటికీ సంబంధిత అధికారులు కనీస చర్యలు చేపట్టడంలేదు. దీనివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నది. పలుచోట్ల భూగర్భజలాలు కలుషితమయ్యాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి బహిరంగ ప్రదేశాల్లో పారిశ్రామిక వ్యర్థాలను డంపింగ్ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు


ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న బుద్ధ నాగజగదీశ్వరరావు


విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద, మళ్ల సురేంద్ర

అనకాపల్లి టౌన్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ అనకాపల్లి పట్టణంలోని ఆరు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 900 మంది విద్యార్థిని, విద్యార్థులకు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్రలు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలల్లో లోకేశ్ జన్మదిన కేకును కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఎన్టీఆర్ వైద్యాలయంలో గర్భిణులు, బాలింతలు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, బీఎస్ఎంకే జోగినాయుడు, బొద్దపు ప్రసాద్, పోలారపు త్రినాథ్, గొంతిన శ్రీను, ఉగ్గిన రమణమూర్తి, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కొణతాల రత్నకుమారి, ఎల్లపు వెంకటేశ్, కాండ్రేగుల సతీశ్, ఉల్లింగుల రమేశ్, ఎన్.రమణారావు, ఎస్కే బాబర్, మేడిశెట్టి నాగప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి మాజీ సభ్యుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ వైద్యాలయంలో బాలింతలు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు బోడి వెంకటరావు, కాండ్రేగుల సత్యనారాయణ, వేదుల సూర్యప్రభ, విల్లూరి రమణబాబు, మళ్ల గణేష్, పూడి త్రినాథ్, భర్నికాన శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణనగర్‌లోని కార్యాలయంలో మంత్రి లోకేశ్ జన్మదిన కేకును టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెంకుపాలెంలోని వృద్ధాశ్రమంలో అందరికీ భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కర్రి దివాకర్, బొడ్డపాటి చినరాజారావు, కోటిపల్లి జేజిబాబు, ఎస్. పద్మలత, కోట్ని ఉమా, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ నిరంతర కృషి

- విశాఖ ఎంపీ శ్రీభరత్
- ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు


గండి బాబ్జీకి కేక్ తినిపిస్తున్న ఎంపీ శ్రీభరత్

సబ్బవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రి నారా లోకేశ్ నిరంతరం కృషి చేస్తున్నారని విశాఖ ఎంపీ శ్రీభరత్ కొనియాడారు. మండలంలోని ఇరువాడ జీఎస్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం రాత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి, ఏపీ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ గండి బాబ్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విశాఖ ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడుతూ లోకేశ్ రాష్ట్రంతో పాటు టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన గండి బాబ్జీని ఆయన అభినందించారు. అంతకు ముందు గండి బాబ్జీ మాట్లాడుతూ మంత్రిగా అహర్నిశలు శ్రమిస్తూ, మరో వైపు టీడీపీ సభ్యత్వాలను కోటి దాటించి పార్టీ కోసం కృషి చేస్తున్న మహానేత లోకేశ్ అని కొనియాడారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ టీడీపీ భవిష్యత్తు, ఆశాజ్యోతి నారా లోకేశ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం కూటమి నేతలు గండి వంశీదీప్, పీలా శ్రీనివాసరావు, గొర్లి రామునాయుడు, భరణికాన బాబూరావు, పైల జగన్నాథరావు, వేగి పరమేశ్వరరావు, వియ్యపు చిన్నా, డి.మధు, పల్లా తాతారావు, కోరాడ శ్రీను, కన్నూరి వెంకటరమణ, పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

గ్యాస్ డెలివరీ బాయ్ చేతివాటం

- సిలిండర్ల నుంచి కొంతమేర గ్యాస్ చౌర్యం
- తన ఇల్లే అడ్డాగా అక్రమాలు
- గమనించిన పక్క ఇంటిలో నివాసం ఉంటున్న వ్యక్తి
- గ్యాస్ ఏజెన్సీకి సమాచారం.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సిబ్బంది




గ్యాస్ డెలివరీ బాయ్ ఇంటిలో మూడు సిలిండర్లను స్వాధీనం చేసుకున్న గోదాము ఇన్‌చార్జి, పక్కన సమాచారం ఇచ్చిన వ్యక్తి ఎస్.తలుపులు (ఇన్‌సెట్‌లో) డెలివరీ బాయ్ నానాజీ ఇంటి ముందు గ్యాస్ సిలిండర్ల ఆటో

నర్సీపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు అన్న చందంగా వుంది వంట గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే ఓ బాయ్ తీరు. వినియోగదారులకు సరఫరా చేసే సిలిండర్ల నుంచి రెండు, మూడు కిలోల గ్యాస్‌ను వేరే సిలిండర్‌లోకి మార్చి, అనంతరం డెలివరీ చేస్తున్నాడు. ఈ ప్రక్రియ అంతా తన ఇంటిలోనే చేస్తున్నాడు. పక్క ఇంటిలో నివాసం వుంటున్న వ్యక్తి ఈ విషయాన్ని గమనించి, సదరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు సమాచారం అందించారు. వారు వచ్చి గ్యాస్ సిలిండర్ల డెలివరీ బాయ్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

నర్సీపట్నంలోని ఎస్సీ కాలనీలో నివాసం వుంటున్న నమ్మి నానాజీ పట్టణంలోని సాయి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ల డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, పీనారిపాలెం పరిధిలోని వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేస్తుంటాడు. గురువారం తన ఇంటి ముందు గూడ్స్ ఆటోను ఆపి మూడు సిలిండర్లను ఇంట్లోకి తీసుకెళ్లాడు. గత కొద్ది రోజులుగా ఇదే విధంగా గ్యాస్ సిలిండర్లను ఇంటిలోకి తీసుకెళ్లడం, కొద్దిసేపటి తరువాత తిరిగి తీసుకువచ్చి ఆటోలో పెట్టడాన్ని పక్క ఇంటిలో నివాసం వుంటున్న ఎస్.తలుపులు అనే వ్యక్తి గమనించారు. అనుమానం వచ్చి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ గోదాము ఇన్‌చార్జికి ఫోన్ చేసి చెప్పారు. కొద్దిసేపటికి గోదాము ఇన్‌చార్జి, మరో ఉద్యోగి కలిసి నానాజీ ఇంటికి వచ్చారు. గ్యాస్ సిలిండర్ల ఆటో ఇంటి బయట వుంది. లోపలికి వెళ్లి చూడగా.. వంట గదిలో రెండు నిండు సిలిండర్లు, ఒక ఖాళీ సిలిండర్, స్టవ్‌కు మరో సిలిండర్ బిగించి వున్నాయి. సిలిండర్లను తూకం వేసే స్ప్రింగ్ కాటా వుంది. ఇంటిలో గ్యాస్ లీకైన వాసన వస్తున్నది. అనంతరం ఆటోలో సిలిండర్లను లెక్కించగా 21 వున్నాయి. వినియోగదారులకు డెలివరీ చేయడానికి నానాజీ గోదాము నుంచి 24 సిలిండర్లను తీసుకెళ్లాడని, దీంతో ఇతని ఇంటిలో వున్న మూడు సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని గోదాము ఇన్‌చార్జి చెప్పారు. డెలివరీ కోసం గోదాము నుంచి తీసుకెళ్లే సిలిండర్లలో నానాజీ కొన్నింటి నుంచి గ్యాస్‌ను వేరే సిలిండర్‌లోకి ఎక్కిస్తున్నట్టు తమకు అనుమానం వుందని ఆయన అన్నారు. కాగా గ్యాస్ డెలివరీ బాయ్ నానాజీని విధుల నుంచి తొలగిస్తామని సాయి గ్యాస్ ఏజెన్సీ డీలర్ సాగర్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు.

27 వరకు కొత్తపల్లి జలపాతం మూసివేత



పాడేరురూరల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతంలో ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు పర్యాటకుల ప్రవేశాన్ని రద్దు చేశామని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజుల పాటు ఆధునీకీకరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ నెల 27వ తేదీ వరకు పర్యాటకులను జలపాతంలోకి అనుమతించవద్దని ఎకో టూరిజం సిబ్బందిని ఆదేశించినట్టు ఆయన పేర్కొన్నారు. పర్యాటకులు ఈ విషయాన్ని గమనించి జలపాతం సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

క్రైం... crime news

నాటుసారా, మద్యం బాటిళ్లు స్వాధీనం : ఒకరి అరెస్టు


స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు, నాటుసారాతో సీఐ, ఎస్ఐలు

నక్కపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో ఓ వ్యక్తి నుంచి మూడు లీటర్ల నాటు సారా, 37 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు గురువారం తెలిపారు. ఈ గ్రామానికి చెందిన జి.చిన అప్పారావు ఇంటి వద్ద సోదాలు నిర్వహించి నాటుసారా, మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు చెప్పారు.

గుండాట ఆడుతున్న నలుగురి అరెస్టు

సబ్బవరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 88వ వార్డు పరిధి వెదుళ్లనరవ గ్రామంలో పోలీసులు గురు వారం గుండాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1,05,530 నగ దును స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి సీఐ పిన్నింటి రమణ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. వెదుళ్లనరవ గ్రామ శివారులో గురువారం కొందరు గుండాట ఆడుతున్నట్టు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ దివ్య, సిబ్బందితో కలిసి సీఐ దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేసి అనకాపల్లి కోర్టుకు తరలించారు.

రెండు తులాల బంగారం, పది తులాల వెండి చోరీ

కృష్ణాదేవిపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : గొలుగొండ మండలం విప్పలపాలెం గ్రామంలోని ఒక ఇంటిలో రెండు తులాల బంగారం, పది తులాల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయి. స్థానిక ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపిన వివరాలిలా వున్నాయి. విప్పలపాలెం గ్రామానికి చెందిన భీమిరెడ్డి రాజేశ్వరి గురువారం ఉదయం వ్యవసాయ పనులు నిమిత్తం పొలానికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చింది. వస్తువులు చిందరవందరగా పడివున్నాయి. దీంతో అనుమానం వచ్చి బీరువా తాళాలు తీసి పరిశీలించగా, రెండు తులాల బంగారు ఆభరణంతోపాటు పది తులాల వెండి వస్తువులు కనిపించలేదు. చోరీ జరిగినట్టు నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వై.తారకేశ్వరరావు వెళ్లి పరిశీలించారు. నర్సీపట్నం నుంచి క్లూస్ టీమ్ వచ్చి పలు చోట్ల ఆధారాలను సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

- విశాఖకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి
- హైదరాబాద్ ఇంటర్వ్యూ నిమిత్తం వెళుతుండగా ఘోరం

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామ సమీపాన గురువారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు బోల్తాపడడంతో విశాఖపట్నం మర్రిపాలేనికి చెందిన కోనా హాసిని కళ్యాణి (21) మృతిచెందింది. మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు చెబుతున్నారు. క్షతగాత్రుల్లో అత్యధికులు విశాఖపట్నానికి చెందినవారిగా చెబుతున్నారు. కల్యాణి విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోందని, ఇంటర్వ్యూ నిమిత్తం హైదరాబాద్ వెళుతుందని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. ఆమె తండ్రి రైల్వే ఉద్యోగి. బుధవారం రాత్రి పది గంటల సమయంలో విశాఖపట్నంలో బయలుదేరిన కావేరి ట్రావెల్స్ బస్సు అర్ధరాత్రి 12:30 గంటల సమయం దాటేసరికి తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువు జీరో పాయింట్ నుంచి గామన్ బ్రిడ్జి రోడ్డులోకి మళ్లింది. కొంతమూరు దాటి కాతేరు గ్రామ పరిధిలోకి వెళ్లేసరికి ఎదురుగా ఒక స్కూటీ రావడంతో దాన్ని తప్పించే క్రమంలో బస్సు డివైడర్‌పైకి ఎక్కి బోల్తా కొట్టి 200 మీటర్లు దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే లోపల నుంచి ఆర్తనాదాలు వినిపించడంతో స్థానికులు స్పందించి సెల్‌ఫోన్ల లైట్ల వెలుగులో బస్సు వెనుక అత్యవసర ద్వారాన్ని పగులగొట్టి అందరినీ బయటకు తీశారు. సమాచారం అందిన వెంటనే తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. త్రీటౌన్ సీఐ అప్పారావు, పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్సులో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కళ్యాణి (21) మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. డ్రైవర్ పరారయ్యాడు. అతను మద్యం సేవించి ఉన్నాడేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండో డ్రైవర్ గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

బస్సు బోల్తాపడిన సంఘటనలో చిన్నకుమార్తె దుర్మరణం పాలవడంతో పెద్దకుమార్తెను పట్టుకుని తల్లి కోన లక్ష్మి రోదిస్తున్న తీరు అక్కడున్నవారిని కలచివేసింది. కల్యాణి తండ్రి రాఘవదాసు విశాఖపట్నం రైల్వేలో ఉద్యోగం చేస్తున్నారు. మర్రిపాలెంలో నివాసం ఉంటున్నారు. రాఘవదాసుకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె కల్యాణి విశాఖపట్నంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల్లో బీటెక్ ఫైనలియర్ చదువుతోంది. గురువారం హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరుకావాల్సి ఉంది. తన బంధువైన దీక్షితతో కలసి కావేరీ ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్ బయలుదేరింది. ప్రమాదంలో నెల్లిమర్లకు చెందిన సంతోష్, గాజువాకకు చెందిన కె.ఫాతిమాబేగం, తునికి చెందిన పి.రాజ్యలక్ష్మి, అన్నవరానికి చెందిన కె.దేవిలకు తీవ్ర గాయాలయ్యాయి.

పేటలో విమానాశ్రయం?

... 5వ పేజీ తరువాయి

ప్రాంతం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి వంద కిలోమీటర్ల లోపే వుంది. ఈ కారణాల వల్ల తుని-అన్నవరం మధ్య ఎయిర్‌పోర్టు నిర్మాణం సాధ్యం కాదని, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్టు తెలిసింది.

పాయకరావుపేట అనుకూలం

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నది. పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల మండలాలకు సరిహద్దులో కాకినాడ జిల్లా, తుని పట్టణం వున్నాయి. దీంతో పాయకరావుపేట, నక్కపల్లి మండలాల సరిహద్దులో కొత్త విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ రెండు మండలాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అందుబాటులో వున్నాయి. అందువల్ల ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేయడం అన్ని విధాలా ఉపయోగకరంగా వుంటుంది. ప్రస్తుతం విశాఖలో వున్న విమానాశ్రయం నౌకాదళం ఆధీనంలో వుంది. దీంతో భోగాపురం వద్ద కొత్త విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. మరో ఏడాదిన్నరలో ఇది అందుబాటులోకి వస్తుంది. పాయకరావుపేటలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఇటు భోగాపురం, అటు రాజమహేంద్రవరం ఇంచుమించు సమాన దూరంలో వుంటాయి. ఏఏఐ నిబంధనలు కూడా అడ్డుకావు. విమానాశ్రయం ఏర్పాటు కోసం పాయకరావుపేట, నక్కపల్లి మండలాల సరిహద్దు ప్రాంతంలో భూములు గుర్తించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

ఓటరు నమోదులో ప్రతిభకు పురస్కారాలు

... 5వ పేజీ తరువాయి

మొత్తం 80 మందిని కొత్తగా ఓటర్లు నమోదు చేయించారు. ఇంకా ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపు, మార్పులను శత శాతం పూర్తిచేశారు.

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలంలోని 222వ పోలింగ్ బూత్ అధికారి ముదునూరి వెంకట సత్యనారాయణమూర్తి ఉత్తమ బీఎల్‌వోగా ఎంపికయ్యారు. పెట్టుగోళ్లపల్లి వీఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఈయన తన పరిధిలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించారు. ఓటరు జాబితాల సవరణకు సంబంధించి అన్ని పనులను వేగంగా, సకాలంలో, సక్రమంగా పూర్తిచేశారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	485
విజయనగరం	489
శ్రీకాకుళం	489